మన సమగ్ర

# ప్రజావాణి

తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 09.06.2026 | సంపుటి : 01 | సంచిక : 154 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 09.06.2026 | Volume : 01 | Issue : 154 | Pages : 12 | Cost : 2/- |









రాష్ట్రంలో పాఠశాలలను

## కుదించే కుట్ర

- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కవిత

హైదరాబాద్,జూన్ 8 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సమీకృత పాఠశాలలు నిర్ణయంపై టిఆర్ఎస్ చీఫ్ కె.కవిత మండిపడ్డారు. రాష్ట్రంలోని 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు సిఎం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

మిగతా2లో...

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..

# గుజరాత్‌కు గులాంగిరి

● మెట్రో, మూసీ ప్రక్షాళనకు ఎందుకు అడ్డుకుంటున్నారు ● సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన ● రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం ● కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలపై మండిపడ్డ సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్ 8 : రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..గుజరాత్‌కు ఇంకెన్నాళలు గులాంగరి చేస్తారని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రోకి కేంద్రం నుంచి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ నిధులు ఎందుకు తీసుకురారని ప్రశ్నించారు. మూసీ మిగతా2లో...




మోడీ పాలనతో

## చిక్కుల్లో దేశం

- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

న్యూఢిల్లీ,జూన్ 8 : ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష

మిగతా2లో...

అంగీకారం ఉన్న సంబంధాన్ని

## తప్పుపట్టలేం

- అది వ్యక్తిత్వంపై మచ్చ కాదు : సుప్రీం వ్యాఖ్యలు
- అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం



2లో

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో

## ఘోర ప్రమాదం

9 మంది మృతి, పలువురికి గాయాలు

స్టీల్‌ప్లాంట్‌లో ఉక్కు ద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ప్రమాదం



2లో

## బిహార్‌లో రోడ్డు ప్రమాదం..

ముగ్గురు నెల్లూరు జిల్లా వాసులు మృతి



అమరావతి,జూన్ 8 తీర్థయాత్రలకు బయలు దేరిన నెల్లూరు జిల్లా వాసుల బస్సుకు ప్రమాదం జరిగి ముగ్గురు యాత్రికులు దుర్మరణం పాలయ్యారు. లారీని ఓవర్ టేక్ చేయబోయిన యాత్రీకుల ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. మృతులు హజరయ్య, వెంకటేశ్వర్లు, పద్మావతిగా గుర్తించారు.జిల్లాలోని సంగం,ఆత్మకూరు, దుత్తలూరు గ్రామాలకు చెందిన 43 మంది

మిగతా2లో...

మహిళా శక్తి మహాసభకు

# సర్వం సిద్ధం

- మహిళల ఆర్థిక సాధికారతకు చారిత్రక మైలురాయి
- మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయండి
- రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ పిలుపు



హైదరాబాద్,జూన్ 8 : తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న 'మహిళా శక్తి మహాసభ'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమా నికి రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళు ్లగా అమలు చేస్తున్న మిగతా2లో...

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సహకారం
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి




హైదరాబాద్,జూన్ 8 :ఓటర్ల జాబితా సవరణలో భాగంగా భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ పక్రియను విజయవంతం చేసేందుకు ఫీల్డ్ స్థాయిలో విధులు నిర్వహించే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లకు తగిన భద్రత, సహకారం అందించాలని, అలాగే సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ పోలీస్ లు పెట్రోలింగ్ ను నిర్వహించాలని సంబంధిత పోలీసు అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో

మిగతా2లో...

సంక్షేమ రాజ్య నిర్మాణం..

## ప్రజాప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం
- రూ..25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్దరణ
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,జూన్ 8 : ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించేదిశగా కృత నిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్ బండ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ. 25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్ కు సబంధించి స్థల పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు మిగతా2లో...



హోర్ముజ్ జలసంధి

## మూసివేత

- సంక్షోభం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు
- కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ

న్యూఢిల్లీ,జూన్ 8 హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్

మిగతా2లో...

బిజెపి అధికారంలోకి వస్తే.. సింగరేణి

## కార్మికులకు కిషన్ రెడ్డి హామీ



హైదరాబాద్,జూన్ 8 : తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణిలో యాత్ర చేశానని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సింగరేణి ఉద్యోగుల ఇన్ కమ్ టాక్స్ మినహాయింపు చేస్తానని బిజెపి నాయకుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలను అడిగినా చేయలేదని, 2028లో అధికారంలోకి రాగానే ఖచ్చితంగా వారికి ఆదాయపుపన్ను మినహాయింపు ఇస్తామని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో గత 12 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణికి సంబంధించి

రెండేళ్లలో ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేశానని, కోలిండియాతోపాటుగా సింగరేణి ఉద్యోగస్తులకు ఇన్సూరెన్స్ పెంచామని, గతంలో 30 లక్షలు, 40 లక్షలుండే ప్రమాదబీమాను నేడు కోటి రూపాయలకు పెంచామని చెప్పుకొచ్చారు. ఓపెన్ క్యాస్ట్ మైనింగ్‌ను తగ్గించేందుకు

మిగతా2లో...

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

(మొదటి పేజీ తరువాయి)

చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ..గుజరాత్‌కు గులాంగిరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. హైదరాబాద్‌కి సింగూరు జలాలను ఎందుకు తీసుకురానివ్వరని ప్రశ్నల వర్షం కురిపించారు. గోదావరి జలాలు తీసుకొస్తే వారికేం ఇబ్బందని నిలదీశారు. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంలుగా ఉంటారని ధ్వజమెత్తారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. రూ.1,674 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వానికి అండగా ఉంటామని మహిళలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్యాన్ని నియంత్రించకపోవడం వల్లే ఢిల్లీని పడావ్ పెట్టారని విమర్శించారు. ముంబైలో ట్రాఫిక్ జామ్, వర్షం వస్తే రోడ్లపైకే నీళ్లు వస్తాయని తెలిపారు. స్లమ్స్‌లో సదుపాయాలు లేక ముంబైలో నివసించే పరిస్థితి లేదని చెప్పారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌కు కంపెనీలు వచ్చాయని ప్రస్తావించారు. ఎయిర్‌పోర్టుకు ఎన్నిగంటల్లో చేరుకుంటామో కూడా చెప్పలేమని అన్నారు. గతేడాది వారంపాటు నీళ్లలోనే చెన్నై ఉందని వివరించారు. కోల్‌కతా శాంతిభద్రతల గురించి చెప్పాల్సిన అవసరమే లేదని తెలిపారు. ఐదు నగరాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ఒక్కటే నగరంగా ఉంటే అనేక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పరిపాలనలో సమస్యలు తలెత్తకుండా 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. అమెరికా సిలికాన్ వ్యాలీతో మన సైబరాబాద్ పోటీపడుతోందని ఉద్ఘాటించారు. గ్రేటర్ చుట్టూ నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలను ప్రజలు గెలిపించారని తెలిపారు. మెట్రో, మూసీ ప్రక్షాళనకు అనుమతులు ఎందుకు తేవట్లేదని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి ఎంత లడాయి మనిషి అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. కిషన్‌రెడ్డి డ్రామాలు ఆపాలని ఎద్దేవా చేశారు. తెలంగాణతో మహారాష్ట్ర సీఎం చర్చలకు రాకుండా.. అడ్డుకుంటున్నది బీజేపీనేనని ఆగ్రహించారు. సబర్మతి అద్భుతమన్న బీజేపీ నేతలు.. మూసీ ప్రక్షాళన చేయరా అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత ఒకాయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారని విమర్శించారు. పదేళ్లపాటు కేసీఆర్, 12 ఏళ్లలో మోదీ ఏం చేశారో అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎకరం రూ.200 కోట్లు పలుకుతున్న ప్రాంతంలో మౌలిక వసతులు అవసరమని చెప్పుకొచ్చారు.
కార్పొరేట్ ఆఫీస్‌ల మాదిరిగానే కార్పొరేషన్ ఆఫీస్ నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లక్ష ఇళు ్ల నిర్మిస్తామని తెలిపారు. ఎక్కడ నివసించేవారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.1,674.74కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మియాపూర్‌లో రూ.161కోట్లతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు.

# సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ఆర్థిక, పాలనపారమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనపడేటువంటి ఒక కట్టడాలు మాత్రమే కాదు.. వేలాదిమంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలిఅడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలిఅడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు. ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణంకు సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ్గ ÷నాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్ లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్ లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలగా నిలుస్తాయనే అశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ను ను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేరయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోటనుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమే కాకుండా, నిరుద్యోగులు ఆయా ఉద్యోగాలను సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ప్రధాన సెంటర్ నుంచి బెస్ట్ లెక్చరర్స్ చెప్పే పాఠాలను.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో నిర్మించబోయే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో, డిజిటల్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు నేరుగా వీక్షించేలా ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు వివరించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించే ఈ భవన సముదాయంలో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాళ్లు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతో ఇక్కడ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

# మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అదె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎస్ఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷-దదెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి మహిళా శక్తి ఒకే వేదికపై సమీకృతం కానున్న ఈ మహాసభ, మహిళల ఆర్థిక ప్రగతి ప్రయాణంలో మరో చారిత్రక మైలురాయిగా నిలవనుంది. ÷రిళిమవారం సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం

## - డిప్యూటీ కలెక్టర్ రాము నాయిక్‌పై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్,జూన్ 8 :** తెలంగాణ రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయిక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. హౌసింగ్ బోర్డు భూముల పరిశీలన సమయంలో రాము నాయిక్ చేసిన భారీ అక్రమాలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్‌లో గజం రూ.2 లక్షలకు పైగా విలువ చేసే హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయిక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు అధికారులు తేల్చారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలనలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ భూములను కాజేయడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ దందాలకు పాల్పడిన అధికారులపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ ఆస్తులను దోచుకునేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# బిహార్‌లో రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు కాశీ యాత్రకు బయలు దేరారు. ఆదివారం గయ్యపుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని వారణాసికి వెళ్తుండగా ఔరంగాబాద్ జిల్లాలో లారీని ఓవర్‌టేక్ చేయబోయి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో 15 మందికి గాయాలయ్యాయి. వీరిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. మరణవార్త తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత, మంత్రులు నారాయణ, ఆనం రాంనారాయణ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**విశాఖ,జూన్ 8 :**విశాఖ స్టీల్ ప్లాంట్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉక్కుకర్మాగారంలోని ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3, హీట్ ఎప్టీలో భారీ మొత్తంలో ఉక్కుద్రవం లీకవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టుగా తెలుస్తోంది. ప్రమాదంలో పది మంది తీవ్రంగా గాయపడినట్టు గా సమాచారం. కాగా మంటలు చెలరేగడంతో కార్మికులు, ఉద్యోగులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. మంటలను అదుపు చేసేందుకు స్టీల్ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు.ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. విశాఖ స్టీల్ప్లాంట్లో జరిగిన ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ఆయన అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. సహాయక చర్యల గురించి స్టీల్ ప్లాంట్ అధికారులు సీఎంకు వివరించారు. అన్నిశాఖల సమన్వయంతో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం

**న్యూఢిల్లీ,జూన్ 8** వివాహానికి ముందు పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం, వ్యక్తిత్వానికి మచ్చ కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అటువంటి సంబంధాన్ని ఆ వ్యక్తి గుణానికి మచ్చగా పరిగణించలేమని పేర్కొంది. అధికారులు మారుతున్న సామాజిక ప్రమాణాల పట్ల సున్నితంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించింది. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. క్రమశిక్షణ కలిగిన బలగాల్లో రిక్రూట్‌మెంట్ సమయంలో వ్యక్తిత్వ ధృవీకరణ అనేది అంతర్భాగంగా కొనసాగుతుందని, కానీ సమకాలీన సమాజంలో వివాహ పూర్వ సంబంధాలు సర్వసాధారణమవుతున్నాయని పేర్కొంది. అందువల్ల వీటిని ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై నింద వేయడానికి సాకుగా ఉపయోగించరాదని పేర్కొంది. నేటి సమాజంలో మారుతూ వస్తున్న పరిస్థితులను అధికారులు కూడా గమనంలోకి తీసుకోవాలని కోరింది. పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థి సెలక్షన్‌ను తెలంగాణా రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు రద్దు చేసిన కేసులో ఈ రూలింగ్ వెలువడింది. సదరు అభ్యర్థి విఫలమైన ప్రేమ వల్ల తలెత్తిన క్రిమినల్ కేసులో వున్నందుకు ఆ సెలక్షన్‌ను రద్దు చేశారు. దీనిపై ఆ అభ్యర్థి చేసుకున్న అప్పీల్‌ను విచారణకు స్వీకరిస్తూ, డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. అంతకుముందు తెలంగాణా హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును పునరుద్ధరించింది.

# హోర్ముజ్ జలసంధి మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు. యూఏఈ వంటి మంచి మిత్రులు మనకున్నారని, ఎల్పీజీ కార్గోలను నేరుగా మనకు పంపగలమని యూఏఈ నుంచి ప్రతిపాదన ఉందని, పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి దేశీయంగా స్ట్రాటజిక్ పెట్రోలియం సహా 30 నుంచి 60 రోజులకు సరిపడా అన్నిరకాల నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇవి 76 నుంచి 80 రోజులకు కూడా సరిపోవచ్చన్నారు.

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పక్రియ ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం అవుతుందని, కావున బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, తిరిగి వాటిని సేకరించాలని ఆయన సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ పక్రియలో పాల్గొనే బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్ల పేర్లను, ఫోన్ నెంబర్లను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా సమన్వయం చేసుకోవడానికి పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా ఎన్నికల అధికారులు సేకరించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ సర్వే పక్రియ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని డీఈఓలను ఆదేశించారు. ఈసందర్భంగా హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొనే అన్ని బీఎల్ఓలు, ఇతర అధికారులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు / డీఈఓలు, ఆయా జిల్లాల పోలీస్ కమిషనర్లు, డిప్యూటీ సీఈఓ (ఎఫ్ఏసీ), నోడల్ అధికారులు, పీఎం-ఐటీ, ఇతర సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాఠశాలలను కుదించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా సిఎం కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఇప్పుడు పాఠశాలలు మూసివేస్తున్నామని ప్రకటించారని, విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అన్నారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులకు కిషన్ రెడ్డి హామీ

(మొదటి పేజీ తరువాయి)

అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను ప్రోత్సహిస్తున్నామని, ప్రయివేట్ మైనింగ్, కమర్షియల్ మైనింగ్ కారణంగా ఉద్యోగాలు పెరుగుతున్నాయన్నారు. కమర్షియల్ మైనింగ్ ద్వారా 800 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగడంతో పాటు దానికి అనుగుణంగా ఉద్యోగాల కల్పన పెరుగుతుందని తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 12వ వార్డులో వార్డు సభ నిర్వహణ

- పరిశుభ్రత, వర్షాకాల జాగ్రత్తలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన
- 12 వార్డు కౌన్సిలర్ జగదీష్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 8:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దపల్లి మున్సిపాలిటీ 12వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్ హాజరై మాట్లాడారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, మురుగు కాలువల్లో చెత్త వేయవద్దని కోరారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వార్డులో ఎక్కడైనా విద్యుత్ స్తంభాలకు సంబంధించిన సమస్యలు లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. అలాగే, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం కింద కుటుంబ యజమాని సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ప్రభుత్వం తరఫున రూ.20,000 ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ఇందుకోసం డెత్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులను సమర్పించాలని సూచించారు. వడదెబ్బ కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయబడుతుందని తెలిపారు. ఇందుకోసం ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, బ్యాంక్ పాస్‌బుక్ తదితర పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ దొడ్డుపల్లి జగదీశ్‌తో పాటు 29వ వార్డు కౌన్సిలర్ రజిని, ఏఈ శ్రీనివాస్, సీఎచ్‌వో మమత, ఆర్ఐ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, సాగర్, సుధీర్, ఆర్పీలు వసంత, రమాదేవి, ఆశా వర్కర్లు మమత, పద్మ, ఏఎన్ఎం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నిట్టూరు గ్రామంలో పోలీసుల అవగాహన సదస్సు

- గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు సూచనలు
- ఎస్ ఐ మల్లేశం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి 08 జూన్,** ఇటీవల నిట్టూరు గ్రామంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, వివిధ వర్గాల మధ్య నెలకొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా పెద్దపల్లి ఎస్సై తన సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ సమాజానికి పెను ముప్పుగా మారుతున్న గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయాల పట్ల యువతతో పాటు తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని వివరించారు. ట్రాఫిక్ నిబంధనల గురించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇతర వాహన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. గ్రామంలో వివిధ వర్గాల మధ్య ఎలాంటి విభేదాలు, ఘర్షణలు తలెత్తకుండా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో కక్షలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించే వారు, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను చట్టప్రకారం బైండోవర్ చేయడం జరుగుతుందని, ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా లేదా జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజలందరూ ఎలాంటి గొడవలకు, రెచ్చగొట్టే వ్యాఖ్యలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# హరీష్ రావు వ్యాఖ్యలు అసత్యాలతో నిండినవే :

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు
- రైతులకు రుణమాఫీ చేసి అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమే -- మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 08**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న హరీష్ రావు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలను పదేపదే చెప్పి వాటిని నిజాలుగా చూపించే ప్రయత్నంచేస్తున్నారని, ప్రజలు వారి మాటలను గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయకుండా వారిని బ్యాంకుల వద్ద డిఫాల్టర్లుగా మార్చిందని ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల వరకు రైతు రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. గతంలో "వరి వేస్తే ఉరే" అన్న బీఆర్ఎస్ నాయకులు నేడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతుగా నిలిచిందని పేర్కొన్నారు. మొక్కజొన్న పంట కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.3,500 కోట్లు కేటాయించి కొనుగోళ్లు నిర్వహించి రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేసిందని తెలిపారు. ఈ విషయాలు హరీష్ రావుకు కనిపించడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రైతుల ధాన్యానికి క్వింటాలుకు 10 కిలోల వరకు కోతలు విధించి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉందని హరీష్ రావు చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదన్న ఆరోపణలను ఖండిస్తూ, ఇటీవల పెద్దకలవల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి సందర్శించి కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించామని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై స్పందిస్తూ, కేసీఆర్ మరియు హరీష్ రావు పర్యవేక్షణలో నిర్మించిన ప్రాజెక్టులో భారీ లోపాలు బయటపడ్డాయని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన పలు సాగునీటి ప్రాజెక్టులు ఇప్పటికీ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇకనైనా కేసీఆర్ కుటుంబ సభ్యులు అసత్య ప్రచారాలను మానుకుని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని విజయరమణరావు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, నుగిల్లా మల్లయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మల్లారెడ్డి ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- పాఠ్యపుస్తకాల పంపిణీ
- విద్యార్థులకు సరిపడా అందిన పుస్తకాలు



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 8:**ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు డిజిటల్ తరగతులతో నాణ్యమైన విద్య అందుతుంది. ఈ విషయాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు సరిపడే పాఠ్యపుస్తకములను మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను తీసుకుని తమ పాఠశాలలకు తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఈఓ పురుమాండ్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో విద్యార్థుల సంఖ్యను గత సంవత్సరం కంటే పది శాతం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి.కనకయ్య, దాసరి సుధాకర్, మదాసి రమేశ్, నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ కత్తుల లక్ష్మారెడ్డి, దుబ్బుడు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నోముల లింగం, రాజు, దర్శనాల రాజ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, చిప్ప దత్తాద్రి, రఫీక్, దేవులపల్లి నర్సింలు,ఏల రాజిరెడ్డి, మన్మోహన్ రెడ్డి,గందె రాజమౌళి,ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీఆర్పీలు దాసరి పెంటయ్య, మోహన్ బాబు, రేణుక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి...

- టియూడబ్ల్యూజే (143) రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08** రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేటు పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని టియుడబ్ల్యూజే (143) రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు లాభార్జనే ధ్యేయంగా సామాన్య , మధ్యతరగతి తల్లిదండ్రులను ఆర్థికంగా , మానసికంగా వేధి స్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అను మతులు లేకుండా పాఠశాల ప్రాంగణాల్లోనే రెట్టింపు ధరలకు పాఠ్యపుస్తకాలు , యూనిఫారాలు విక్రయిస్తూ దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజ మాన్యాలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గుండు ముత్తయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక తనిఖీలు





**మంథని నియోజక వర్గం, జూన్ 8, ప్రజావాణి:** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలిసి బస్టాండ్, పలు దుకాణాలు, పాఠశాలల పరిసరాల్లో మంథని ఎస్సై దేగల రమేష్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ, ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# ఖానాపూర్‌లో గ్రామ సభ నిర్వహణ





**మంథని నియోజక వర్గం, జూన్ 8, ప్రజావాణి:**మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ, వ్యవసాయ,ఆరోగ్య శాఖల అధికారులు, మంథని ఎస్ఐతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. అధికారులు తమ శాఖల వివరాలను ప్రజలకు వివరించి, గ్రామస్థుల సూచనలు స్వీకరించారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.

# నాచేపల్లి లో క్రీడా మైదానాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి, జూన్ 8:**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నాచేపల్లి లో చైతన్య ఫౌండేషన్ సహకారంతో పాటు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న క్రీడా మైదానాన్ని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆటస్థలం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువుతో పాటు ఆటలపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,సర్పంచ్ భూక్యా మౌనిక ఉప సర్పంచ్ ముంద్ర నాగప్రసాద్, నాయకులు నెల్లూరి భద్రయ్య, నల్లాని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట్. దాస్ గడ్డ గ్రామ అభివృద్ధి గ్రామ సభ...



**సంగారెడ్డి మన ప్రజావాణి జూన్ :08**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిలఖాన్ పేట్, దాస్ గడ్డ గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ పంచాయతీ అవార్డు ప్రైజ్ మనీతో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు, ఓటరు జాబితా సవరణ, ఎల్‌నినో, వర్షాకాల చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ, సాగునీరు, విద్యుత్, తాగునీటి సరఫరా, NFBS పథకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2026 ప్రకారం ఇంటి వద్దనే చెత్తను వేరు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు,హరితహారం, పరిశుభ్రత, వర్షపు నీటి సంరక్షణ, గ్రామ సౌందర్యీకరణ వంటి అభివృద్ధి పనులపై ప్రజల సూచనలు స్వీకరించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, అన్ని శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గాగిల్లాపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త

● హుస్నాబాద్ -- ఇల్లంతకుంట మధ్య కొత్త బస్సు సర్వీసు ప్రారంభం



**బెజ్జంకి, జూన్ 8 (ప్రజావాణి)** :సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. గ్రామ ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ -- ఇల్లంతకుంట మధ్య కొత్త బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ బస్సు హుస్నాబాద్ -- కోహెడ -- వింజపెల్లి -- రామచంద్రపురం -- గాగిల్లాపూర్ -- బెజ్జంకి -- ఇల్లంతకుంట మార్గంలో రాకపోకలు సాగించనుంది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకు గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ వద్దకు బస్సు చేరుకుంటుంది.ఈ బస్సు సేవ అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు విద్య, వైద్యం, వ్యాపారం, ఇతర అవసరాల కోసం ప్రయాణాలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు మరియు మహిళలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారనుంది.గ్రామానికి ఈ బస్సు సౌకర్యం కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఈ బస్సు సేవను సద్వినియోగం చేసుకోవాలని గాగిల్లాపూర్ సర్పంచ్ ఎర్రల జానకి రాజు కోరారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వివాదంపై స్పష్టత -- ప్రకాశ్ కుమార్ వ్యాఖ్యలు అసత్యమని అంగీకారం





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 08సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌కు సంబంధించిన అంశంపై ప్రకాశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు అసత్యమని ఇప్పుడు సంబంధిత వ్యక్తి స్వయంగా అంగీకరించినట్లు సమాచారం.గ్రామ పరిధిలో నిన్న ఈ విషయంపై చర్చలు, వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. అయితే ఇప్పుడు తన మాటలు తప్పుగా వెళ్లినట్లు, అవి నిజానికి ఆధారంలేనివని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో సర్పంచ్‌పై వచ్చిన అపవాదాలకు స్పష్టత వచ్చినట్లు స్థానికంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని పెద్దలు సూచిస్తున్నారు. ప్రజా ప్రతినిధులపై ఆరోపణలు చేయేటప్పుడు పూర్తి ఆధారాలు ఉండాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటి తాజా పరిణామాలతో ఈ వివాదానికి తాత్కాలికంగా తెరపడినట్లు గ్రామ వర్గాలు పేర్కొంటున్నాయి.

## బీరప్ప స్వామి,దుర్గమ్మ తల్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండల పరిధిలోని కర్నాల్‌పల్లి, చందాయిపేట గ్రామాల్లో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా కర్నాల్‌పల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చందాయిపేట గ్రామాలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి గ్రామస్తులు,కురుమ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామాల్లో పాడి పంటలు సమృద్ధిగా పండాలని శ్రీ బీరప్ప స్వామి,దుర్గమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కురుమ సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 కార్యాచరణ ప్రణాళికలపై సమావేశం







**మన సమగ్ర ప్రజావాణి జూన్ 08 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**అందోల్--జోగిపేట ప్రాంతంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 కార్యాచరణ ప్రణాళికలపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రధాన అతిథి మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ 99 కార్యాచరణ ప్రణాళికలు దోహదపడతాయని తెలిపారు. అభివృద్ధి పనులను గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు సమన్వయంతో అమలు చేయాలని సూచించారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రగతి సాధ్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేసి నిర్ణీత కాలపరిమితిలో కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వెల్లడించారు.

## వాసాలమర్రిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పరిశీలన...

● క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08**
యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. సోమ వారం రోజు తుర్కపల్లి మండలం వాసలమర్రి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయి , వాటిలో ఎన్ని పూర్తయ్యాయి , ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ప్రతి ఇల్లు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో నేరుగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకుని , సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే గ్రామంలో ఇంకా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన కుటుంబాలు ఎన్ని ఉన్నాయో , వారిలో ఎల్-2 కేటగిరీలో ఎంత మంది ఉన్నారో , అర్హులైన వారు ఇళ్ల నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనే వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపించా మన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి...

● వివిధ ప్రాంతాల ప్రజల నుండి 72 అర్జీల స్వీకరణ.

● సంబంధిత అధికారులను ఆదేశించిన రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 72 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 48 , మున్సిపాలిటీ 7 , సర్వే ల్యాండ్ 3 , గ్రామీణ అభివృద్ధి 3 , పిడి హౌసింగ్ 3 , సంక్షేమ శాఖ 2 , వ్యవసాయ , ఇరిగేషన్ , ఉపాధి కల్పన , విద్య , బీసీ వెల్ఫేర్ , ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , ఆర్డీవో శేఖర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఎంపీ రఘునందన్ రావు




**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :08** సంగారెడ్డి జిల్లా కంది మండలం కంది బి జె పి కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించరు సమావేశంలో అయన మాట్లాడుతు రోజు వార్తలలో కనపడాలని కల్వకుంట్ల కవిత ఏమి తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడం తగదు కవిత ఏం మాట్లాడినా మేము గౌరవించి మాట్లాడతాం రఘునందన్.కించపరిచేలా మాట్లాడారు అన్నారు మరి kcr మాట్లాడినప్పుడు వఎ చేశావు అస్సలు జహీరాబాద్ ఎంపీ ఎవరో తెలియకుండా కవిత మాట్లాడింది రఘునందన్ జహీరాబాద్ కు కాదు మెదక్ కు ఎంపీ బుల్లెట్ ట్రైన్ నేను ఎక్కడ మాట్లాడాలేదు సింగూర్ నీటి గురించి మాట్లాడింది మీ నానా kcr ఒక్కసారి సింగూర్ వైపు చూడలేదు ఏమి తెలియకుండా ఈరోజు జగ్గారెడ్డి, రఘునందన్ ,దామోదర్ పై విమర్శలు చేయడం తగదు కనీసం trs పార్టీ ఎక్కడ ఉంది ప్రభుత్వం స్థాపిస్తావా తెల్లాపూర్. అస్సలు కవితకు చూపించింది రఘునందన్ తెల్లాపూర్ ను తెలంగాణపురం అని మారుస్తామని చెప్పారు నాడు మరి పది ఇళ్ళ6 అధికారంలో ఉంది ఏం చేశారు తనకి జహీరాబాద్, మెదక్ ఎంపీ.లు ఎవరో తెలువారు రఘునందన్, హరీష్ ఒక్కటే అని మాట్లాడుతుంది బావ మరదలా మధ్య ఏమన్నా ఉంటే మీరు చూసుకోండి అందులో నన్ను లాగితే బావుండదు 5 కోట్లతో తిరగడానికి బస్సు కొన్న కేసీఆర్ ఒక్కసారి అయినా మెదక్. జిల్లాలో తిరిగర ఏదో ఒక దానిపై వార్తల్లో ఉండాలి అనే ఉద్దేశ్యంతో రాజకీయాలకు వచ్చావు తప్ప చేసేది ఏమి.లేదు ఎవరితో ములాఖాత్ రాజకీయాలు రఘునందన్ చేయదు TRS పార్టీ నడపడానికి డబ్బులు ఎక్కడివి, ఎవరితో పొత్తులు పెట్టుకున్నావు తెలుసు తెలంగాణలో ఎవరితో లాలూచీ పడకుండా రాజకీయం చేస్తున్నాము లాలూచీ పడే కుటుంబం మిది దుబ్బాకలో రోడ్లు లేక రాయపోల్ లో పోలీస్ స్టేషన్ కిరాయి భవనంలో ఉన్నాయి సింగూర్ జలాలు శుద్ధి చేయాలి పది సంవత్సరాల పాలనలో చేసింది ఏం లేదు మీ. నాన్న పేరు పై మీాజ అయ్యావు నేను ఎక్కడ ములాఖాత్ రాజకీయాలు చేయలేదు TRS పార్టీ అధికారంలోకి రావడం పక్కనపెడితే GHMC ఎన్నికల్లో పోటీచేసి ఎన్నిస్థానాలు గెలుస్తావో చెప్పు జిల్లాలో వచ్చి మళ్ళీ రఘునందన్ పేరు పై విమర్శలు చేస్తే నేను జబ్లిహిల్స్ మీ ఇంటి.ముందు మైకు పెట్టీ మరి మాట్లాడతా మెదక్.జిల్లా అభివృద్ధి చెందలేదు అని విమర్శిస్తే అందులో మొదటి కారణమైన వ్యక్తి కేసీఆర్ మీ కుటుంబం బాగుపడటానికి, స్వంత ఆస్తులు పెంచు కోవడానికి తప్ప మీ అధికారం అభివృద్ధికి వినియోగించలేదు బుల్లెట్ ట్రైన్ కు రఘునందన్ కు సంబంధం లేదు కానీ బుల్లెట్ ట్రైన్ గురించి ప్రభుత్వం ఎద్దైనా ఆదేశాలు ఇచ్చినట్టు ఉండే ఆ పత్రాలు ఇవ్వండి నేనే పార్లమెంట్ లో ప్రస్తావిస్తా పది సంవత్సరాలు మీ నాన్న అధికారంలో ఉంటే ఏరోజు అయినా ప్రభుత్వ ఆసుపత్రికి, పాఠశాలకు వెళ్ళవా.ఇప్పుడు నీ అవసరం.కోసం ఉచిత వైద్యం విద్య అంటూ పార్టీ పెట్టవు ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు దేశపాండే కొండాపూర్ జగన్ పార్టీ నాయకులు తదితరులు పాలుగోన్నారు

## శీనన్న వచ్చాకే దశాబ్దాల అభివృద్ధి సాధ్యమైంది..!

● తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో హస్తం కండువా కప్పుకున్న 50 కుటుంబాలు



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :దశాబ్దాలుగా మా ప్రాంతంలో జరగని అభివృద్ధి.. మంత్రి పొంగులేటి శీనన్న వచ్చిన తర్వాతే కళ్లముందు సాక్షాత్కరిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వడం, మా పొన్నేకల్ గ్రామంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మిస్తుండటమే ఇందుకు నిదర్శనం. మా గ్రామానికి, మా ప్రాంతానికి మంత్రి పొంగులేటి ఇస్తున్న ఈ ప్రత్యేక ప్రాధాన్యతను గుర్తించే మేమంతా కాంగ్రెస్ బాట పట్టామని పార్టీలో చేరిన పలువురు నేతలు పేర్కొన్నారు.సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం వేదికగా ఖమ్మం రూరల్ మండలంలో కీలక రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్, సీపీఎం సహా వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమానికి, పొంగులేటి అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పార్టీలో చేరారు. క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నేకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ చేరికల ప్రక్రియ విజయవంతంగా సాగింది.కాంగ్రెస్ గూటికి చేరిన వారిలో రాయల సైదులు,మారపొంగు నరేష్, సిరిపల్లి లక్ష్మయ్య, గార్లపాటి ఉపేందర్, వరగాని ఉపేందర్ కుటుంబాలతో పాటు సుమారు 50 కుటుంబాల వారు ఉన్నారు. దశాబ్దాల వెనుకబాటుకు పొంగులేటి చొరవతోనే మోక్షం లభిస్తుందని నమ్మి, తమ గ్రామాభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, కళ్యెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యం చిన్ని కృష్ణారావు, ఖమ్మం రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రమణ, పొన్నేకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రవి, లింగా శ్రీనివాస్, గునిగంటి రమేష్, తెళ్లపూడి శ్రీనివాస్, వరగాని శ్రీనివాస్, కోట వెంకటేశ్వర్లు, పొన్నేకంటి ఉపేందర్, పెద్దపొంగు ఉపేందర్, మోరు రమేష్, మురకొండ వెంకటేశ్వర్లు, వరగాని నాగేశ్వరరావు, బొడ్డు హనుమంతు, కొత్తా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమిటీల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదు...

● టియుజెఎస్సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్య నారాయణ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08** :టియుజెఎస్సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్య నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం నిన్న ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 679 జి ఓ తో ఏర్పాటైన కే కే కమిటీ కొలమానం , కాలమానం లేని విధంగా కాలయాపన కమిటీలా మారకూడదని కొద్ది మందికే ఏవో కొన్ని తాయిలాలు ఇచ్చి చేతులు దులుపు కుందామని ప్రయత్నం చేస్తుందని ఒక వేళ అదే విధంగా చేస్తే అందుకు ఉద్యమకారులు ససేమిరా ఒప్పుకోరని ఉద్యమకారుల డిమాండ్లను 100 రోజుల్లో పరిష్కరించక పోయినట్లయితే మా రూట్ మ్యాప్ మాకు ఉన్నదని మరో పోరాటానికి ఉద్యమ కారులను సన్నద్ధం అవుతున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యమ కారుల కమిటీలో ఉద్యమ సంఘాలకు అవకాశం ఇవ్వాలని , మహిళా , విద్యార్థి నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇందులో చని పోయిన వారి కుటుంబాలకు , జైలు జీవితం గడిపిన వారి కుటుంబాలకు , వికలాంగు లైన వాళ్లకి ఎఫ్ఐఆర్ బైండవర్ కేసులు ఉన్న వారిని , పేపర్ కటింగ్ లు ఉన్నవారిని , ఉద్యమాన్ని వెనుక ఉండి నడిపించిన వారికి మొదలైన వారందరికీ అంటే సుమారు 70,000 మందికి అన్ని సదు పాయాలను కేటాయించాలని మాట్లాడారు. 250 చదరపు గజల ఇంటి స్థలం , 25 వేల పెన్షన్ ,100 ఎకరాల్లో అమరుల స్మృతి వనం , 50 లక్షల సామాన్య ప్రమాద బీమా , కోటి రూపాయల రుణం , గుర్తింపు కార్డులు 100 రోజుల్లో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నిబంధనలకు తూట్లు పొడుస్తూ 111 జీ ఓ లో అక్రమ కన్వెన్షన్ హాల్ నిర్మాణం...

- ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? లేవా ?అనే సందేహాలు
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఎప్పుడు?







**షాబాద్//,జూన్ 08( ప్రజావాణి )**షాబాద్ మండలంలోని మద్దూరు గ్రామం111 జీఓ పరిధిలో ఎస్ వి కన్వెన్షన్ హాల్ కొనసాగుతుండటంపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.అనుమతులు, నిబంధనలు పాటించకుండా ఎస్ వి కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అమలులో ఉన్న నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయంపై సంబంధిత శాఖలు వెంటనే విచారణ చేపట్టి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎలాంటి అనుమతులు లేకుండా కూడా

మద్దూర్ గ్రామ పంచాయతీకి మాత్రం సంవత్సరానికి 75000 వె రుపాయలు

టాక్సీ ఇస్తున్నాను ఇస్తారని గ్రామపంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ చెప్పారు.

ఎమ్మార్వో వివరణ

షాబాద్ మండలంలోని మద్దూరు గ్రామంలో ఎస్ వి కన్వెన్షన్ హాల్ సంబంధించి వస్తున్న ఆరోపణలపై మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) స్పందించారు. సంబంధిత నిర్మాణానికి అవసరమైన అనుమతులు, పత్రాలపై పరిశీలన జరుగుతోందని తెలిపారు.111 జీఓ నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదులు అందినట్లయితే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఆర్ఓ స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినా ఉపేక్షించబోమని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఎంఆర్ఓ పేర్కొన్నారు.

# 17 మండలలలకు ఆర్టీసీ బస్సులు మంజూరు...

- జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08** జిల్లా గ్రామీణాబివృధి సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా కు సంభందించిన 17 మండలాలకు ప్రభుత్వము ఆర్టీసీ బస్సుల ద్వారా ఎక్స్ప్రెస్ , మెట్రో ఎక్స్ప్రెస్ మంజూరి కాబడినవి.ఒక్కక్క బస్సుకు రూ. 36.00 లక్షలను ఇట్టి 30. లక్షలను (జాతియ రూరల్ లైలిహూడ్స్ మిషన్ ) ద్వారా మంజూరు కాబడినవి. మిగిలిన రూ. 6.00 లక్షలను మండల మహిళా సమాఖ్యల సొంత నిధుల నుండి (సిఐఎఫ్) కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫౌండ్ ద్వారా సమ కూర్చడం జరిగింది. ఆర్టీసీ వారికి ఇట్టి బస్సులను అద్దెకు ఇవ్వడం జరిగింది. ఆర్టీసీ వారు ప్రతి నెల ఈఎంఐ కింద రూ. 69468/- చేలించడం జరుగుతుంది. 09, జూన్ 2026 పరేడ్ గ్రౌండ్స్ , సికింద్రాబాద్ లో నిర్వహించబడును. ఇందిరా మహిళా శక్తి -- విజయోత్సవ సదస్సు సందర్బంగా రాష్ట వ్యాప్తంగా 553 బస్సులను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్వం చేయనున్నారు. ఇందులో భాగంగా మన జిల్లాకు చెందినా 17 మండలాలకు చెందినా ఆర్టీసీ బస్సులను కుడా ముఖ్యమంత్రి ప్రారంబిస్తారని జిల్లా గ్రామీణాబివృది అధికారినాగిరెడ్డి నీడొక ప్రకటనలో వెల్లడించారు.

# కాలువకు సైడ్ రోడ్డు ఏర్పాటు

- రైతులకు,వాహనాలకు సౌకర్యవంతమైన రాకపోకలు



**కోహెడ, జూన్ 8:** సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలో శనిగరం ప్రాజెక్టు నుంచి వచ్చే కాలువకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సైడ్ రోడ్డు ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ దానబోయిన సత్తవ్వ ఆదేశాల మేరకు ఆమె భర్త దానబోయిన పోచయ్య చొరవ తీసుకుని గ్రామ ప్రజల సహకారంతో కాలువ పక్కన రోడ్డు పనులను చేపట్టారు. ఈ రోడ్డు ఏర్పాటుతో కాలువ వెంట రైతులు, గ్రామస్తులు సులభంగా రాకపోకలు సాగించే అవకాశం కలిగింది.వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులకు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు తదితర వ్యవసాయ యంత్రాల రాకపోకలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. గ్రామాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ పంచాయతీ ప్రతినిధులను అభినందించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసం అప్పుల బాట...

- ఫీజుల ఫైర్‌తో తల్లి దండ్రులకు చుక్కలు.
- అడ్మిషన్ నుంచి వార్షిక రుసుముల వరకు దండయాత్ర.
- పిల్లల చదువుల కోసం అప్పులు.. తాకట్టుల బాటలో కుటుంబాలు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08** జూన్ నెల అడుగుపెట్టగానే విద్యార్థుల్లో కొత్త తరగతుల సందడి మొదలవుతుంది. అయితే అదే సమయంలో తల్లిదండ్రుల గుండెల్లో ఆందోళన అలుము కుంటుంది. కొత్త విద్యా సంవత్సరం అంటే పిల్లలకు ఆనందం..కానీ తల్లి దండ్రులకు మాత్రం వేలాది రూపాయల ఖర్చుల భారం. పెరుగుతున్న జీవన వ్యయం , అదుపు తప్పు తున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులు , అదనపు రుసుముల మోతతో పేద , మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.అడ్మిషన్ అంటేనే ఆర్థిక దెబ్బ..విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అడ్మిషన్ ఫీజులు , ట్యూషన్ ఫీజులు , పుస్తకాలు , నోట్‌బుక్స్ , యూనిఫాంలు , బ్యాగులు , షూస్ , స్టేషనరీ కొనుగోళ్లతో తల్లిదండ్రులపై భారీ భారం పడుతుంది. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఒక్కో విద్యార్థి పై ప్రారంభ దశలోనే రూ. 20 వేల నుంచి రూ. 80 వేల వరకు ఖర్చు అవుతుంది. ఇద్దరు , ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబాలకు ఈ వ్యయం మరింత భారంగా మారుతుంది. ఫీజుల పేర్లు మారుతున్నాయి...భారం మాత్రం పెరుగుపోతుంది. ట్యూషన్ ఫీజులతో సరి పెట్టకుండా డిజిటల్ క్లాస్‌రూమ్ , యాక్టివిటీ , పరీక్షలు , ప్రత్యేక కోచింగ్ , వార్షికోత్సవాలు , రవాణా వంటి పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తు న్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పాఠశాలలకు దూరంగా ఉండే విద్యార్థుల తల్లిదండ్రులకు బస్సు ఫీజులు మరో పెద్ద భారంగా మారాయి. చదువు కోసం అప్పుల ఊబిలోకి పిల్లల భవిష్యత్తు కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమవు తున్న తల్లిదండ్రులు అప్పుల బాట పడు తున్నారు. బంగారం తాకట్టు పెట్టడం , ప్రైవేట్ అప్పులు చేయడం , పొదుపు లను ఖాళీ చేయడం వంటి మార్గాలను ఆశ్రయిస్తున్నారు. రోజువారీ కూలీలు , చిన్న చిన్న వ్యాపా రులు , ప్రైవేట్ ఉద్యోగులు విద్యా ఖర్చుల ను భరించేందుకు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎంత కష్టమైనా భరిస్తాం..కానీ ప్రతి ఏడాది పెరుగుతున్న ఫీజులు మా శక్తికి మించి పోతున్నాయి. “అప్పులు చేసి అయినా చది విస్తున్నాం” అని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల నియంత్రణ పై ప్రశ్నలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపు పై సమర్థ వంతమైన నియంత్రణ లేదనే విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ప్రతి ఏడాది కొత్త పేర్లతో రుసుములు పెంచు తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలంటే ఫీజుల నియంత్రణ , పారదర్శక విధానాలు , ఆర్థికంగా బలహీన వర్గాలకు ప్రభుత్వ సహాయం అవసరమని కోరుతున్నారు. విద్య హక్కుగా ఉండాలి.. భారంగా కాదు..దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్య కోసం తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్న పరిస్థితి మారాల్సిన అవసరం ఉంది. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విద్య హక్కుగా మిగలాలే గానీ , కుటుంబాలను ఆర్థికంగా కుంగదీసే భారంగా మారకూడదని విద్యార్థుల తల్లిదండ్రు లతోపాటు పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నంగునూరులో ప్రత్యేక గ్రామసభ



**ప్రజావాణి నంగునూరు, జూన్ 8:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నంగునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ సానాదుల బాల పోచయ్య అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, వ్యవసాయాభివృద్ధి, విద్యా ప్రోత్సాహం తదితర అంశాలపై సభలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బాల పోచయ్య మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో గ్రామ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు డ్రై డే--ఫ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. తాగునీటి వనరుల సంరక్షణ, క్లోరినేషన్, మురికి కాలువల శుభ్రత, శానిటేషన్ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించి దిగుబడులు పెంచుకోవాలని, పంటల వ్యర్థ పదార్థాలను పొలాల్లో కాల్చకుండా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం, వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) సాయి వర్మ, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నితిశ్ కుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

- భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించింది
- యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం
- ప్రతిరోజూ యోగా జీవితంలో భాగం చేసుకోవాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్





**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 8 ( ప్రజావాణి )**భారతదేశం ప్రపంచానికి యోగా అనే అమూల్యమైన వరాన్ని అందించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీశైలంలో నిర్వహించిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పకుండా ఆచరించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యోగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశైలంలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా కార్యక్రమంలో సుమారు 2,100 మంది పాల్గొని యోగాభ్యాసం చేశారు. కార్యక్రమం కోసం ఆలయ ముఖద్వారం సమీపంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయగా, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు విస్తృత ఏర్పాట్లు చేశారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సన్నిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందదాయకమని అన్నారుజిల్లా యంత్రాంగం, రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల సూచనల మేరకు దేవస్థానం పరిధిలో యోగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం కోసం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగా గురువులను ఆహ్వానించామని, గత రెండు రోజులుగా సిబ్బంది, స్థానికులు, యాత్రికులకు ప్రత్యేక యోగా శిక్షణ అందించామని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు.యోగ సాధన వల్ల శారీరక, మానసిక సామర్థ్యాలు పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు మానసిక ప్రశాంతత పెరుగుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ప్రముఖ యోగా గురువు శ్రీ గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం సాధకులతో సూక్ష్మ వ్యాయామాలు చేయించి, ప్రణవ ధ్యానం, ప్రాణాయామం నిర్వహించారు. ప్రాణాయామం ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ యోగాసనాలను అభ్యసింపజేశారు.యోగాభ్యాస సమయంలో ప్రతి ఆసనానికి సంబంధించిన ప్రయోజనాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ వివరించారు. త్రికోణాసనం, ఉత్థాన పాదాసనం, అర్ధ హలాసనం, శలభాసనం వంటి ఆసనాలతో పాటు కపాలభాతి, అనులోమ-విలోమ, శీతలి, భ్రామరి తదితర ప్రాణాయామ విధానాలను నిర్వహించారు. శారీరక ఆసనాలు, శ్వాస నియంత్రణ, ధ్యానం, ప్రాణాయామం యోగాలోని ప్రధాన అంశాలని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డీఓ వెంకటశివ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, జిల్లా నోడల్ అధికారి డా. వాణి, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు శ్రీమతి జి. గంగమ్మ, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన డా. దీవి హయగ్రీవాచార్యులు వ్యాఖ్యాతగా వ్యవహరించి యోగా విశిష్టత, యోగ సాధన ద్వారా కలిగే ఆధ్యాత్మిక అనుభూతులను విశదీకరించారు. అనంతరం యోగా గురువులు, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు విశిష్ట అతిథులను శ్రీస్వామి-అమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలతో సత్కరించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గుడిపల్లిలో ప్రత్యేక గ్రామసభ



**ప్రజావాణి దేవరకొండ ప్రతినిధి జూన్ 8** ఈరోజు గుడిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గతంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చినప్పుడు గౌరవ దేవరకొండ ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సందర్భంలో ఈ గ్రామానికి సంబంధించిన ఎస్సీ కాలనీలో నాలుగు స్తంభాలు గాను రెండు స్తంభాలు వర్షం వస్తే కరెంట్ షాట్ వస్తుంది. అదేవిధంగా మరో రెండు స్తంభాలు శిథిల వ్యవస్థలో ఉన్నాయి. ఇదే విధంగా బీసీ కాలనీలో కూడా ఒక ఆరు స్తంభాలు కావాలని అడగగా గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఒకేసారి అన్ని రావు బీసీ కాలనీ ఎస్సీ కాలనీకి సంబంధించి 8 స్తంభాలు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత ఏఈ గారికి ఆదేశించడం జరిగింది. అదేవిధంగా నడింబాయి గూడెం రోడ్డు గుంతలమయంగా అయింది సార్ గ్రామ సర్పంచ్ గా నేను గ్రామపంచాయతీ నిధులను ఆ రోడ్డు మట్టి వేస్తాను అని అడగగా పంచాయతీ రాజ్ ఏఈ గారికి గౌరవ ఎమ్మెల్యే గారు సర్పంచ్ గారికి ఎస్టిమేషన్ కాపీ ఇవ్వండి అని చెప్పడం జరిగింది ఇది జరిగి రెండు మాసాలు కావస్తున్న ఇవ్వకపోగా సర్పంచ్ గారు నడింపాయగూడం రోడ్డు మట్టి వేయడం జరిగింది. ఇట్టి విషయం 99 రోజుల ప్రణాళికలు భాగంగా ఇవాళ నిర్వహిస్తున్న గ్రామ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడిపల్లి ఎమ్మార్వో గారిని ప్రభుత్వం దృష్టికి తీసుకోవాల్సిందిగా వెంటనే గ్రామ సమస్యలపై స్పందించవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో హై స్కూల్ లో ఉన్నటువంటి ట్యాంకు చితల వ్యవస్థలో ఉంది దానికి ప్రత్యామ్నాయంగా చూడవలసిందిగా కోరడం జరిగింది. ఇట్టి సమస్యలు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సింది కోరడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ప్రభుత్వ భూములలో ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ ఆసుపత్రి మరియు రైతు వేదిక ముందల ఆక్రమణలకు పాల్పడడం జరుగుతుంది. ఇలా చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజు, ఎమ్మార్వో మధు హాసిని, గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ అర్వపల్లి శీనయ్య, అంగన్వాడి సిబ్బంది, బి ఎల్ వోలు,సంబంధిత అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు అండగా సీఎం సహాయనిధి

**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 8:**నిరుపేద ప్రజలకు కొండంత అండగా సీఎం సహాయనిధి నిలుస్తోందని గారకుంటతండ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అన్నారు. గ్రామానికి చెందిన గుగులోతు లక్ష్మీ 08 నెలల క్రితం అనారోగ్యం కారణంగా ఆపరేషన్ చేయించుకున్నారు. నిరుపేద మహిళ కావడంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పయిడిమర్రి రంగనాథ్ చొరవతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రూ.41 వేల CMRF చెక్కు మంజూరు అవడంతో సోమవారం బాధిత మహిళకు స్థానికులతో కలిసి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు సైదానాయక్, బూలీ బాయి, జయరాం, జలేంధర్, గ్రామ పెద్దలు దీప్లానాయక్, లకుపతి, టెంక, శ్రీను, జబ్బర్, సంతోష్, సుక్కమ్మ, సక్రు తదితరులు పాల్గొన్నారు



# కల్మలచెరువు గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 8 గరిడేపల్లి** మండలంలోని కల్మలచెరువు గ్రామంలో సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాల సంయుక్తంగా గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ బచ్చులకూరి శ్రీను హై స్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాశం అరుణ ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అమరవరపు సంధ్య హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు, పిఎస్ హెడ్ మాస్టర్ చీకటి సైదులు ఆధ్వర్యంలో ఈరోజు కల్మలచెరువు నందు బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. తల్లిదండ్రుల నుండి మంచి స్పందన పాఠశాలలో చేరటానికి సంసిద్ధ తెలిపినారు. గ్రామపంచాయతీ టాక్టర్ తో తో ఫ్లెక్సీలు కట్టుకొని మైకు తోని పత్తి ఇంటిని ప్రతి బజారు నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిఎస్ ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌడిచెర్లలో మహేశ్వర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సంగారెడ్డి మన ప్రజావాణి జూన్ :08**సంగారెడ్డి మండలం గౌడిచెర్ల గ్రామంలో మహేశ్వర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు వైద్యుల సలహాలు, ఈసీజీ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు.అలాగే నరాల బలహీనత, సాధారణ ఆరోగ్య సమస్యలు మరియు ఇతర అనారోగ్య సమస్యలపై వైద్యులు పరీక్షలు చేసి తగిన సూచనలు అందించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి రవీందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నాగరాణి, ఉపసర్పంచ్ బాలరాజ్, వార్డు సభ్యులు నిరోషా శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్, కృష్ణ, నరహరి, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన మహేశ్వర హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి గ్రామ ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ. 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.నూతనంగా నిర్మించిన ఈఆర్వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్‌కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:

- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి
- ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన డీఆర్ఓ









**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 08:**ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్ఓ రాజేశ్వరి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణంలోని నల్లపోచమ్మవాడకు చెందిన ఎం.డి. షాబాన డబుల్ బెడ్‌రూమ్ గృహం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, సంబంధిత హౌసింగ్ శాఖ అధికారులకు నివేదిక పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్ఓ సూచించారు.గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన బి. శంకర్ తనకు దివ్యాంగుల వీల్‌చైర్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అధికారులకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన రవికుమార్ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాచ్‌మన్ పోస్టులో అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, వారధి సొసైటీ అధికారులకు పంపించి పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పోరుమామిళ్ల మెడికల్ షాపుల్లో దోపిడీ బెంబేలెత్తుతున్న రోగులు!

**పోరుమామిళ్ల జూన్ 08 ప్రజావాణి పోరుమామిళ్ల (మండల కేంద్రం):** నిరుపేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాలను ఆసరాగా చేసుకుని పోరుమామిళ్ల మండలంలోని పలు మెడికల్ షాపుల నిర్వాహకులు నిలువు దోపిడీకి తెరలేపారు. జీవన గమనంలో అత్యవసరమైన మందుల అమ్మకాల్లో ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని పిండుకుంటున్నారు. రోగమొస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా,ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్లినా.చివరకు మందుల కొనుగోలు కోసం మెడికల్ షాపులకు రావాల్సిందే. ఇదే అదనుగా భావిస్తున్న కొందరు వ్యాపారులు మానవత్వాన్ని మరచి కాసుల కక్కుర్తితో విపరీతమైన రేట్లు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎంఆర్పీ (వీ౹ా) పేరుతో మాయాజాలంసాధారణంగా నాన్-షెడ్యూల్డ్ డ్రగ్స్, కొన్ని రకాల బ్రాండెడ్ కంపెనీల మందులపై ముద్రించే గరిష్ట విక్రయ ధర (MRP) మార్కెట్ రేటు కంటే చాలా రెట్లు అధికంగా ఉంటుంది.ఈ లొసుగును పోరుమామిళ్లలోని కొందరు మెడికల్ షాపుల యజమానులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వాస్తవానికి కొనుగోలు ధరపై నిర్ణీత లాభం (మార్జిన్) మాత్రమే వేసుకుని అమ్మాల్సి ఉండగా,స్ట్రిప్పులపై ఉన్న భారీ ఎంఆర్పీ ధరలకే విక్రయిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారు.మరికొన్ని చోట్ల నిరక్షరాస్యులైన గ్రామీణ రోగులను టార్గెట్ చేస్తూ.మందుల అసలు ధర కంటే అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం.బిల్లులు అడిగితే ముఖం చాటేస్తున్నారు!మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసిన ప్రతి ఔషధానికి పక్కా కంప్యూటర్ లేదా నగదు బిల్లు (Cash Bill) ఇవ్వాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అయితే,పోరుమామిళ్లలోని




మెజారిటీ షాపుల్లో రోగులకు ఎలాంటి బిల్లులు ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా చదువుకున్న వారు బిల్లు అడిగితే.జీఎస్టీ అదనంగా పడుతుంది,కంప్యూటర్ పని చేయడం లేదు"అంటూ సాకులు చెబుతూ ముఖం చాటేస్తున్నారు. బిల్లులు ఇవ్వకపోవడం వల్ల తాము ఎంత దోచుకుంటున్నామో బయటకు తెలియకుండా జాగ్రత్తపడుతున్నారు.నాణ్యత లేని 'జెనరిక్' మందులు.బ్రాండెడ్ ధరలు!అతి తక్కువ ధరకు లభించే కొన్ని కంపెనీల జెనరిక్ మందులను తెచ్చి,వాటిని కార్పొరేట్ కంపెనీల బ్రాండెడ్ మందుల ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారు. రోగులకు ఏ మందులు ఇస్తున్నారో, అవి ఎంతవరకు పనిచేస్తున్నాయో తెలియని అయోమయ స్థితి నెలకొంది. డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్‌లో ఉన్న మందులు కాకుండా,వాటికి ప్రత్యామ్నాయంగా (Alternative) తమకు ఎక్కువ లాభాలు వచ్చే మందులను రోగుల చేతుల్లో పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామీణ ప్రజలే ప్రధాన లక్ష్యంపోరుమామిళ్ల చుట్టుపక్కల ఉన్న పదుల సంఖ్యలోని గ్రామాల నుంచి పేద ప్రజలు, కూలీలు వైద్యం కోసం ఇక్కడికి వస్తుంటారు. మందుల ధరలపై అవగాహన లేకపోవడం వల్ల వ్యాపారులు ఎంత చెబితే అంత డబ్బులు చెల్లించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి మరీ రోగాల నివారణకు మందులు కొంటున్నామని, కానీ ఇక్కడి రేట్లు చూస్తే గుండె ఆగుతోందని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిఘా కరవు!మండలంలో ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (ఔషధ నియంత్రణ శాఖ అధికారులు) గానీ,స్థానిక అధికారులు గానీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మెడికల్ షాపుల్లో కనీసం ధరల పట్టికను కూడా ప్రదర్శించడం లేదు. నిబంధనల ప్రకారం క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్‌లు షాపుల్లో ఉండాలి.కానీ,ఇక్కడ క్లీనర్లు, సహాయకులే మందులు ఇస్తున్న దాఖలాలు ఉన్నాయి.అధికారుల ఉదాసీనత వల్లే మెడికల్ మాఫియా రెచ్చిపోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే చర్యలు చేపట్టాలిఉన్నతాధికారులు స్పందించి పోరుమామిళ్ల మండల కేంద్రంలోని అన్ని మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించాలి.పక్కా బిల్లుల విధానాన్ని అమలు చేయాలి.ఎంఆర్పీ ధరల దోపిడీపై ప్రత్యేక నిఘా పెట్టాలి.నిబంధనలు ఉల్లంఘించే షాపుల లైసెన్సులను రద్దు చేయాలి.వైద్యాన్ని వ్యాపారంగా మార్చి ప్రజల ప్రాణాలతో,సొమ్ముతో చెలగాటమాడుతున్న మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు తప్పవని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- బొడ్మట్‌పల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ
- నా గ్రామం నా బాధ్యత
- సర్పంచ్ అవినాష్ కుమార్

**టేక్మాల్ జూన్ 8: మన ప్రజావాణి:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్"లో భాగంగా సోమవారం ప్రత్యేక గ్రామసభను గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు పారిశుధ్యం, చెత్త వర్గీకరణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) యాదయ్య హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, విషపూరిత చెత్తను విడివిడిగా సేకరించి గ్రామపంచాయతీకి అందించాలని సూచించారు. చెత్తను శాస్త్రీయంగా వర్గీకరించడం వల్ల గ్రామ పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు.అలాగే ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మొక్కల సంరక్షణ, పన్నుల వసూళ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు.బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిర్మూలించి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన వారికి స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల మంజూరుకు చర్యలు చేపడతామని చెప్పారు. గ్రామ ప్రజలు డంపింగ్ యార్డును సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేసి



రీసైక్లింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. గ్రామ నర్సరీలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వీధి దీపాలు, శానిటేషన్ వ్యవస్థలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.సర్పంచ్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, బొడ్మట్‌పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే "మన పిల్లలు మన పాఠశాలలోనే చదవాలి" అనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తులసిరాం, ఉపసర్పంచ్ మాధవి నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి రాందాస్ చౌహాన్, వార్డు సభ్యులు లక్ష్మీ, రవిశంకర్, కృష్ణవేణి, నర్సింలు,ఎండి కరీం,బాగమ్మ పెంటయ్య, వ్యవసాయ శాఖ ఏఈఓ మహేష్, ఉపాధ్యాయులు సంధ్య, అశోక్, ఐకేపీ దుర్గయ్య, ఈజీఎస్ బీరప్ప,




అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, వీఓ లీడర్లు, రిటైర్డ్ టీచర్లు రాందాస్ సార్, నరసప్ప సార్, ధనంజయ పట్లోల్ల, రాజు సార్,అందోల్ కిష్టయ్య, బాలయ్య, కంకర కృష్ణ, అనంత్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

- రాష్ట్ర వ్యవసా య, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా



పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను



మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో 'ఆలోక'స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్08:**పరిగి పట్టణంలోని టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన' ఆలోక'స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ట్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే స్కూల్‌ను ప్రారంభించారు.అనంతరం స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ,విద్యా రంగ అభివృద్ధికి ఇటువంటి విద్యాసంస్థలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధి చెందుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షిస్తూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా



ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు. అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,





గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల కుదింపు నిర్ణయాన్ని విరమించుకోవాలి: డీటీఎఫ్



**ప్రజావాణి,నంగునూరు,జూన్ 8:**ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించే ఆలోచనను విరమించుకోవా లని డీటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వారు నంగునూరులో మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తగ్గితే పాఠశాలలను మూసివేయడం పరిష్కారం కాదన్నారు. నాణ్యమైన బోధన కోసం పాఠశాలల్లో తగు సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్య బలోపేతానికి బడ్జెట్ నిధులు పెంచాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచి,ప్రభుత్వ పాఠశాలలను కుదిస్తామనడం సరైనది కాదన్నారు. పాఠశాలలను కుదించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.వెంకట రమణా రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, ఎస్ ప్రభాకర్ రెడ్డి జిల్లా బాధ్యులు, ఎనగందుల మనీష్ కుమార్, దేవర మల్లయ్య, ఇంద్రసేనారెడ్డి,రాములు, శ్రావణ్ కుమార్, సంపత్ రెడ్డి, బి.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభకు రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎల్లంకి వంశీధర్ నియామకం



**మంథని నియోజక వర్గం, జూన్ 8, ప్రజావాణి:**తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా మంథని మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్‌ను మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియమించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ఆర్య వైశ్య సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న వంశీధర్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లంకి వంశీధర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్య వైశ్యుల ఐక్యత, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం బలోపేతానికి కృషి చేస్తానని, మహా సభ లక్ష్యాల సాధనకు తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. పలువురు ఆర్య వైశ్య సంఘ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# మున్సిపల్ పరిధిలోని పలువార్డు సభలలో పాల్గొన్న

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట జూన్ 7 ( ప్రజావాణి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక పత్తిదారుల సంఘంలో 7,22,27,30వార్డులకు గాను నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మన ఇల్లు ఎలాగైతే శుభ్రంగా అలాగే మన ఇంట్లో వెలువడినటువంటి చెత్త చెదారం తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి సంబంధిత చెత్త బండికి ఇవ్వాలని ప్రాణన వర్షాకాలం దృశ్య కవర్లు కానీ ప్లాస్టిక్ బాటిల్స్ గాని డ్రైన్ లో వేయవద్దని అలాగే మన పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పలువురికి ఆదర్శంగా నిలవాలని అమ్మ మనకు జన్మనిస్తే మొక్కలు పునర్జన్మణిస్తాయని తెలుపుతూ పలు అంశాలపై చర్చించడం జరిగింది ముఖ్యంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు,2026 జల్ సంచయ్-జల్ భగీధారి కింద రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణండ్రైన్ల పూడికతీత శుభ్రపరచడంరుతుపవనాల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళిక,త్రాగునీటి సరఫరా నిర్వహణ నీటి నిల్వ నివారణ పారిశుధ్యంరోడ్ల నిర్వహణ వీధి దీపాలుమొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు ఫిర్యాదుల పరిష్కారం వంటి వాటిపై చర్చిస్తూ ఇట్టి కార్యక్రమంకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార



పదార్థాలు పిల్లలకు ఆరోగ్యాన్ని అందించే పౌష్టికాహారం పిల్లల ఎదుగుదల సంబంధించిన విషయాలు తల్లికి సంబంధించిన విషయాలు వివరించారు ఎంపీడీసీఎల్ఏఈ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండడానికి సంబంధిత వార్డుకు లైన్మెన్ జేఎల్ఎం ఉన్నారని తెలిపారు ఆరోగ్య శాఖ వారి మాట్లాడుతూ ఎండ కాలం దృశ్య వడదెబ్బతో ఎవరైనా మరణించినట్లయితే సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయించాలని అలాగే రోజువారీగా ఎండ సమయంలో బయటికి వెళ్లిన విధిగా నీరు త్రాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్స్ శీలం శ్రీనివాస్ చందా రాజు ఫిరోజ్ మంద రాధామంద రాజేష్ ఏఈ వికాస్,వార్డు ఆఫీసర్స్ సి ఎల్ ఆర్ పి ఆర్ పి లు సిపిడిఎల్ ఏసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి






టీచర్స్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ ఏ ఎల్ ఎం జె ఎల్ ఎమ్ వార్డుల పెద్దలుప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మిలిగిరిపేట ప్రాజెక్టు వాగు సమీపంలో మొసలి పిల్లల కలకలం.. రైతుల్లో ఆందోళన



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :08:**సంగారెడ్డి జిల్లా మిలిగిరిపేట ప్రాజెక్టు వాగు సమీపంలోని పంట పొలాల వద్ద మొసలి పిల్లలు కనిపించడం స్థానిక రైతులను భయాందోళనకు గురిచేస్తోంది. ఇటీవల వరుసగా వాగు పరిసర ప్రాంతాల్లో మొసలి పిల్లలు సంచరిస్తుండటంతో రైతులు తమ వ్యవసాయ పనులకు వెళ్లేందుకు భయపడుతున్నారు. పంట పొలాలకు నీటి పారుదల పనులు, వ్యవసాయ కార్యకలాపాల కోసం ప్రతిరోజూ వాగు ప్రాంతానికి వెళ్లే రైతులు మొసలి పిల్లలను చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొసలి పిల్లలు కనిపించడం వల్ల సమీపంలో పెద్ద మొసళ్లు కూడా ఉండే అవకాశం ఉందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు అటవీ శాఖ, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. మొసళ్ల సంచారంపై అధికారులువెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వాగు పరిసర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని గ్రామ పెద్దలు సూచించారు. మొసలి పిల్లల సంచారం కారణంగా రైతులు, గ్రామస్తులు భయంతో గడుపుతుండగా, అధికారులు పరిస్థితిని పరిశీలించి ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

# ప్రమాదకరంగా మారిన సీసీ రోడ్డు -- మట్టి పోసి సమతలీకరణ చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి



**ప్రజావాణి -- జన్నారం:**జన్నారం మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ ఇరువైపులా మట్టి పోసి సమతలీకరణ పనులు చేపట్టకపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్డు అంచులు ఎత్తుగా ఉండటంతో ఇప్పటికే పలువురు చిన్నారులు మరియు వాహనదారులు స్వల్ప గాయాలకు గురయ్యారని గ్రామస్తులు తెలిపారు పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వెంటనే రోడ్డు ఇరువైపులా మట్టి పోసి సమతలంగా చేయాలని వారు పదేపదే అధికారులను కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించి, పనుల నాణ్యతను తనిఖీ చేసి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. స్థల పరిశీలన పూర్తిచేయకుండానే బిల్లులు మంజూరు చేసి ఉంటే సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి, రోడ్డు ఇరువైపులా మట్టి పోసే పనులను తక్షణమే పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# సుందిల్లలో మూడేళ్ల నీటి కష్టాలకు చెక్

- ఒకటి,రెండు,మూడు వార్డుల్లో పైప్‌లైన్ మరమ్మతులు షురూ.
- పది రోజుల్లో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన గర్రెపల్లి చంద్రకళ నరేష్ గౌడ్.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 08**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలోని ఒకటి,రెండు, మూడు వార్డుల ప్రజలకు మూడేళ్లుగా వెంటాడుతున్న తాగునీటి సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. వాటర్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా గుడివాడ ప్రాంతం,బాలసాని రవి ఇంటి పరిసర పైభాగంలో ఉన్న ఇళ్లకు సరైన నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,గ్రామస్థులు సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఐదవ వార్డు సభ్యురాలు గర్రెపల్లి చంద్రకళ నరేష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించిన సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పది రోజులలోపు పైప్‌లైన్ మరమ్మతుల పనులను పూర్తి చేస్తానని బాధ్యత తీసుకుని పనులు ప్రారంభింపజేశారు. అలాగే ఐదవ వార్డుకు సంబంధించిన పనుల విషయంలో ఐదవ వార్డు సభ్యురాలు త్వరితగతిన చర్యలు తీసుకుని మరమ్మతులు చేపట్టారు. ప్రస్తుతం పైప్‌లైన్ మరమ్మతుల



పనులు జరుగుతున్నందున నీటి సరఫరా సుమారు ఒక గంట ఆలస్యంగా వచ్చే అవకాశం ఉందని,ప్రజలు సహకరించాలని నాయకులు కోరారు. మూడేళ్ల సమస్యకు పరిష్కారం



లభిస్తుండడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సకాలంలో స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఐదవ వార్డు సభ్యురాలు గర్రేపల్లి చంద్రకళ నరేష్ గౌడ్ దంపతులకు,గ్రామ కార్యదర్శి రమేష్,గ్రామ పంచాయతీ సిబ్బందికి,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పెరిగిన నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని

- ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద మధ్యతరగతి ప్రజలపై భారం మోపుతున్న మోడీ సర్కార్
- జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు డిమాండ్

**జమ్మికుంట జూన్ 7 (ప్రజావాణి):**ప్రజా వ్యతిరేక విధాలనాలను అవలంబిస్తూ పేద ప్రజలపై కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతుందని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు సోమవారం రోజున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరపై కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం 29 రూపాయలు ధర పెంచి పేద ప్రజలపై మొయ్యని భారాన్ని వేశారని ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో మళ్లీ గ్యాస్ సిలిండర్ ధరను మరింత పెంచడం ప్రజలపై అదనపు భారం మోపడమేనని గ్యాస్ ధరల పెంపు కార్మికులు రైతులు గృహిణులు సాధారణ కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే పెంచిన నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపడతామని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను పెంచడం సరైన పద్ధతి కాదని ప్రజలకు ఉపయోగపడే చర్యలను చేపట్టాలని ఈ సందర్భంగా అంబాల రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



# టీచర్,ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ




**బెజ్జంకి, జూన్ 8 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో నూతనంగా మంజూరైన బెజ్జంకి, చీలాపూర్, పెరకబండ, దాచారం గ్రామాల పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో మహిళా బోధకులు, మహిళా ఆయాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) మహతి లక్ష్మి తెలిపారు. మహిళా బోధకుల పోస్టులకు ఇంటర్మీడియట్‌తో పాటు ప్రీ-ప్రైమరీ కోర్సు అర్హత కలిగి ఉండాలని, ఎంపికైన వారికి నెలకు రూ.8,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళా ఆయా పోస్టులకు 7వ తరగతి విద్యార్హత ఉండాలని, వారికి నెలకు రూ.6,000 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 8 నుంచి 12వ తేదీ వరకు బెజ్జంకి ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంఈఓ సూచించారు.

# మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దుచేసి బెస్ట్ అవైలబుల్ స్కీవ్ సీట్ల కేటాయింపును నిలిపివేయాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ పర్లపెల్లి నాగరాజు



**జమ్మికుంట జూన్ 8 (ప్రజావాణి)** జమ్మికుంటలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటు చేసుకున్న ఘటనలు అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, 2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద సీట్ల కేటాయింపును నిలిపివేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ ప్రభుత్వం కల్పించాల్సిన పుస్తకాలు బ్యాగులు తదితర సౌకర్యాలు అందించకుండా వారి తల్లిదండ్రుల నుంచే డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు గత ఏడాది నవంబర్ 4న పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు యాజమాన్య వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై సామాజిక సంక్షేమ బాలల సంక్షేమ శాఖ అధికారులు విచారణ నిర్వహించినట్లు తెలిపారు అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక బాలికపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారుఇలాంటి తీవ్రమైన ఆరోపణలుఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోలేదని నాగరాజుఆరోపించారుముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వెంటనే విచారణ చేపట్టి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద కొత్త సీట్ల కేటాయింపును నిలిపివేయాలని కలెక్టర్‌ను కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత

- బడిబాట కార్యక్రమంలో ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్



**రాయికల్ :జూన్ 08 (ప్రజావాణి):**ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం, ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేర్పును పెంచేందుకు ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటిక్యాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరిదని అన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యలభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట గ్రామంలో బెల్ట్ షాపులు మూసివేయుటకు ఏకగ్రీవ తీర్మానం



**ప్రజావాణి శాయంపేట:** గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ జరిగినది సభలో అనేక అంశాలు చర్చ అనంతరం శాయంపేట గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తిస్థాయిలో బందు చేయాలని వంగర సాంబయ్య ప్రతిపాదినించినారు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలంతా ఏకగ్రీవంగా బెల్టుషాపులు బంద్ చేయాలని తీర్మానం చేసినారు 15 రోజుల గడువుతో పూర్తిగా ఆపేయాలని అన్నారు ఎవరైనా తీర్మానానికి వ్యతిరేకంగా షాపులు నిర్వహిస్తే పదివేల రూపాయల జరిమానా విధించబడును అని తీర్మానం చేసినారు ఈ విషయాన్ని గ్రామ ప్రజలు బాగా ఆలోచించినారు ఎందుకనగా ఒక క్వాటర్కు ఎమ్మార్పీ ధరలకే అమ్మ వలసి ఉన్నది కానీ నిర్వహకులు 40 రూపాయలు ఎక్కువ ధర తీసుకుంటున్నారు ప్రజలు ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బెల్టు షాపుల ద్వారా ఎప్పుడు పడితే అప్పుడు మద్యం అమ్ముతున్నారని ఆర్థికంగా తీవ్ర నష్టం కలుగుతుందని భావించి తీర్మానించినారు ఈ తీర్మానాన్ని గ్రామ ప్రజలందరూ సంపూర్ణంగా బెల్ట్ షాపులు మూసివేయుటకు అందరూ సహకరించాలని కోరారు

# గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో చేస్తుంది :

- డిప్యూటీ కమిషనర్ విద్యా లత







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** గ్రామ పంచాయతీ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిప్యూటీ కమిషనర్ విద్యాలత అన్నారు. సోమవారం చింతకాని మండలం నేరడ గ్రామం లో గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామ సభ లో ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు.99 రోజులు ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా గత మూడు నెలలు గా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తుంది అన్నారు. డిప్యూటీ సీఎం మధిర నియోజకవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె కొనియాడారు.రానున్న కాలం లో పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే దానికోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ చింతకాని ఎండీఓ శ్రీనివాస్ రావు ఎంపీవో పర్వీనా మండల అధికారులు ఏ ఈ రఘు మండల ఆర్ ఐ శ్రీనివాస్ ఇతర మండల్ అధికారులు గ్రామ దీపికలు గ్రామ సెక్రటరీ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వర్ రావు , ఉపసర్పంచ్ బాల ఏసు వార్డ్ సభ్యులు ద్వాక్రా సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు .గ్రామ సభ అనంతరం జిల్లా పరిషత్ స్కూల్ లో మొక్కలు నాటారు.అంతే గాకుండా గ్రామం లో నిర్మించ తలపెట్టిన నూతన వివో బిల్డింగ్ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కొత్త విద్యా సంవత్సరం వేళ.. విద్యా వ్యవస్థపై ఆశలు, సవాళ్లు

- జూన్ 15న మ్రోగనున్న బడి గంటలు

**మంథని నియోజక వర్గం, జూన్ 8, ప్రజావాణి:** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు సందడిగా మారుతున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొత్త లక్ష్యాలతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాల మెరుగుదల, నాణ్యమైన బోధన, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వాలు విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాయి. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, డిజిటల్ బోధనకు అవసరమైన పరికరాల ఏర్పాటు వంటి పనులు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి.

నాణ్యమైన విద్యే ప్రధాన లక్ష్యం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల బోధన సరిపోదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉంది.



ఇందుకోసం ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ బోధనలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెడుతున్నారు.

డిజిటల్ విద్యకు పెరుగుతున్న ప్రాధాన్యం

కరోనా తర్వాత ఆన్‌లైన్ విద్య, స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ కంటెంట్ వినియోగం విస్తరించింది. విద్యార్థులు మొబైల్ యాప్‌లు, వీడియో పాఠాలు, వర్చువల్ తరగతుల ద్వారా అభ్యసించే అవకాశాలు పెరిగాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ పరికరాల కొరత ఇంకా సవాలుగానే ఉంది.

ఎదురవుతున్న సమస్యలు

విద్యా రంగంలో కొన్ని సమస్యలు కొనసాగుతున్నాయి. ఉపాధ్యాయుల ఖాళీలు, విద్యార్థుల డ్రాపౌట్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు తగ్గడం, ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు, పరీక్షల ఒత్తిడి వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడం ఇప్పటికీ ప్రధాన సవాలుగా ఉంది.

జాతీయ విద్యా విధానం ప్రభావం

జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి-2020) అమలుతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, బహుభాషా విద్య, వృత్తి విద్యకు ప్రాధాన్యం పెరుగుతోంది. పాఠ్యాంశాల్లో మార్పులు, అనుభవాత్మక బోధన, సాంకేతిక విద్య విస్తరణ వంటి అంశాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడనున్నాయి.

తల్లిదండ్రులు, సమాజం బాధ్యత

విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కీలక పాత్ర పోషించాలి. పిల్లలపై అధిక ఒత్తిడి లేకుండా వారి ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించడం అవసరం. పాఠశాలలు కేవలం మార్కుల కోసం కాకుండా విలువలు, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాల్సిన అవసరం ఉంది.

ముగింపు

కొత్త విద్యా సంవత్సరం విద్యార్థులకు కొత్త ఆశలు, అవకాశాలను తీసుకువస్తోంది. విద్యా రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు నాణ్యమైన బోధన, సాంకేతికత వినియోగం, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం పెరిగితేనే భావి తరాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడగలవు. విద్యను హక్కుగా మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి పునాదిగా భావించి ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# బహుజన్ సమాజ్ పార్టీక్యాడర్ క్యాంపు శిక్షణ కార్యక్రమం

- బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సామాజిక పరివర్తన సదస్సు
- మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు







**జమ్మికుంట జూన్ 8 ( ప్రజావాణి)**బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి) హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక హుజురాబాద్ కమలాపూర్ మండలాలలో సెక్టార్ బూత్ కమిటీల నాయకులతో జమ్మికుంట వినాయక గార్డెన్ లో క్యాడర్ క్యాంపు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది హుజురాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మందసమ్మయ్య సభాధ్యక్షత చేపట్టి నాయకులతో మహనీయులకు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు దొడ్డి సమ్మయ్య హాజరై వివిధ మండలాల నుండి సమావేశానికి విచ్చేసిన నాయకులకు బహుజన సమాజ్ పార్టీ బలోపేతంకై దిశ నిర్దేషణ చేశారుబహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ప్రతి ఒక్కరు బూత్ కమిటీ లెవెల్ లో సమర్థవంతంగా పని చేయాలని10 శాతం ఉన్న అగ్రకుల ఆధిపత్య నాయకులకు ఓట్లేసి అధికారాన్ని అంటగట్టడం మన దౌర్భాగ్యం అని అన్నారు ఇకనైనా90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రకుల పేద ప్రజలందరూ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా తయారు కావాలని పిలుపునిచ్చారుదేశంలో మహనీయుల ఆశయ సాధనకై పనిచేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారుఈ కార్యక్రమంలో హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిలు వేల్పుల మల్లేశం డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య సీనియర్ నాయకులు ఈదునూరి రమేష్అసెంబ్లీ నాయకులు పెరిక శ్రీనివాస్ మారముల్ల సదయ్య రాచపల్లి రమేష్ గరిగ చంద్రయ్య సెక్టార్ కమిటీ బూత్ కమిటీ నాయకులు బహుజన నాయకులు మేధావులు సుమారు 150 మంది పాల్గొన్నారు

# రాజకీయ స్వార్ధము కోసమే దువ్వాడ శ్రీధర్ జీడి పప్పు, పిక్కలు పై సెస్ (పన్ను) అమలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారూ..

- జీడి పప్పు, పిక్కలు పై రెండు రకాలుగా అక్రమ పన్ను వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు తగవు..
- రాష్ట్ర మంతా జీడి,పప్పు పిక్కలు పై సెస్ పన్ను అమలు జరుగుతుంది..
- ఒక్క పలాస మార్కెట్ కమిటీ లోనే రెండు రకాలుగా పన్నులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు తగవు.
- పలాస మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాస్ రావు మండి పడ్డారు..





**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజక వర్గంలో నీ మార్కెట్ కమిటీ ఆధ్వర్యములో జరుగుతున్న జీడి పప్పు పిక్కలు నుంచి అదనపు పన్ను వసూళ్లు చేస్తున్నారని దువ్వాడ శ్రీధర్ ప్రచారము చేయడం పై పలాస వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాస్ ఆగ్రహము వ్యక్తము చేశారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు .. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీపై సోషల్ మీడియా,కొన్ని మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని మార్కెట్ కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.1966 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చట్టం ప్రకారమే మార్కెట్ సెస్ వసూలు చేస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం పలాసలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ సేవలు ఆన్‌లైన్‌లోకి మారినట్లే మార్కెట్ సెస్ చెల్లింపులను కూడా ఆన్‌లైన్ విధానంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.ఈవిధానం కొత్తది కాదని,2018లోనే ప్రవేశపెట్టినప్పటికీ సాంకేతిక కారణాలతో నిలిచిపోయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూలై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ సెస్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో పలాస మార్కెట్ యార్డ్‌లో కూడా డీలర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు వివరించారు.ఆన్‌లైన్ విధానం వల్ల డబుల్ టాక్సేషన్ జరుగుతుందనే ప్రచారంలోఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.ఇది పన్ను (టాక్స్) కాదని, చట్టబద్ధమైన మార్కెట్ సెస్ మాత్రమేనని తెలిపారు. రైతుల వద్ద నుంచి జీడిపిక్కలు కొనుగోలు చేసే సమయంలో కొనుగోలు విలువపై 1 శాతం సెస్ వసూలు చేయడం జరుగుతుందని చెప్పారు.ఉదాహరణకు రూ.10 వేల విలువైన జీడిపిక్కలు కొనుగోలు చేస్తే రూ.100 మాత్రమే సెస్ చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.ఆన్‌లైన్ విధానం అమలుతో డీలర్లు మార్కెట్ కార్యాలయాలకు వచ్చి నగదు చెల్లించాల్సిన అవసరం ఉండదని,చెల్లింపు పూర్తయిన వెంటనే రసీదు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనివల్ల వ్యాపారులకు సమయం,ఖర్చు ఆదా కావడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సెస్ భారం తక్కువగా ఉందని స్పష్టము చేశారు..దువ్వాడ శ్రీధర్ తప్పుడు ప్రచారము పై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు..పలాస మార్కెట్ కమిటీ లో నిబంధాలకు బిన్నంగా జీడి పప్పు,పిక్కలు పై రెండు రకాలుగా పన్నులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు చేయడము పై దువ్వాడ శ్రీధర్ వివరణ ఇవ్వాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.రెండు దశాబ్దాలుగా పలాస మార్కెట్ కమిటీ లో ఎలాంటి తప్పుడు ప్రచారం ఇంతవరకు లేదని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రస్తుతం మార్కెట్ కమిటీ లో అవినీతి జరుగుతుందనీ తప్పుడు ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీధర్ పై మల్లా ఆగ్రహము వ్యక్తము చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆంధ్రయ్య,దుర్యదంరవు డైరెక్టర్ల డోకులుపాడు మాజీ సర్పంచ్ కె. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# చెర్లాకొండాపూర్‌లో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**రాయికల్; జూన్ 08(ప్రజావాణి) :**రాయికల్ మండలంలోని చెర్లాకొండాపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు వేసవి దృష్ట్యా కీర్తిశేషులు దేవుని నర్సింలు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దేవుడి నారాయణ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండ వేడిమిని తట్టుకోలేక కష్టపడుతున్న కూలీలకు మజ్జిగ అందజేసి వారి దాహార్తిని తీర్చారు.ఈ సందర్భంగా దేవుని నారాయణ సేవాభావాన్ని గ్రామస్తులు,అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవుని రవి, పంచాయతీ కార్యదర్శి నవ్యశ్రీ,ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కృషి విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని

- జమ్మికుంటలో ఈనెల 11నప్రకృతి వ్యవసాయం కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మేలోన కార్యక్రమాలు
- సమ్మేళనానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మండల అధ్యక్షులు రమేష్ యాదవ్







**జమ్మికుంట జూన్ 7 (ప్రజావాణి)**రైతాంగానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయం కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 11న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారుసోమవారం రోజున జమ్మికుంటలో స్థానిక బిజెపి నేతలతో రైతు సమ్మేళన ప్రోగ్రాం కు సంబంధించి సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గంగడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం (నాచురల్ ఫార్మింగ్ ) వైపు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు భూసారాన్ని కాపాడుకుంటూ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు జమ్మికుంటలో జరిగే రైతు సమ్మేళన కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్.హాజరవుతారని తెలిపారుజిల్లాలోని రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలు బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనిఆయనకోరారుఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, తుర్పాటి రాజు కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్ ఓజ్జా శ్రీనివాస్ పుప్పాల రఘు కైలాసకొటి గణేష్ ప్రశాంత్ ఆడువాల శ్రీధర్ కౌన్సిలర్లు కొలకాని రాజకుమారి తుర్పాటి చందనశంకర్ తదితరులు పాల్గొన్నారు

# కొండామర్రిలో నేల సంరక్షణపై రైతులకు అవగాహన





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 8**మండలంలోని పంచాయతీ కేంద్రం కొండామర్రి గ్రామంలో సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం (కలికిరి) ఆధ్వర్యంలో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ కె. మంజుల రైతులకు నేల సంరక్షణ, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువులు, జీవ శిలీంద్రనాశినుల వినియోగంపై అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట పంటల సాగు, సేంద్రీయ ఎరువుల వినియోగంతో రసాయన ఎరువుల వినియోగాన్ని 25 నుంచి 30 శాతం వరకు తగ్గించవచ్చని తెలిపారు.వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శివకుమార్ మాట్లాడుతూ ఎరువుల పంపిణీ ఇకపై APAIMS 2.0 యాప్ ద్వారా జరుగుతుందని చెప్పారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. యూరియా, డీఏపీ తగినంతగా అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, డీఆర్‌సీ అధికారి పి. రామకృష్ణరాజు, శాస్త్రవేత్త సోమశేఖర్ బాబు, ఆత్మ అధికారి అమృత్ కుమార్ రెడ్డి, వీఏఏ జయంతి, అభ్యుదయ రైతు చంద్రమౌళి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లి మండలానికి 1100 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల కేటాయింపు

- రేపటి నుంచి రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు ప్రారంభం



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 8:** ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని చౌడేపల్లి మండల రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. మండలానికి మొత్తం 1100 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను కేటాయించినట్లు వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ తెలిపారు. ఈ విత్తనాల పంపిణీ కోసం జూన్ 9, 2026 నుంచి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలు (ఆర్‌బీకేలు) ద్వారా రైతుల నుంచి రిజిస్ట్రేషన్లు స్వీకరించనున్నారు.వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ తీసుకుని సంబంధిత రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి నిర్ణీత మొత్తాన్ని చెల్లించిన రైతులకే విత్తనాలు అందజేయ బడతాయని స్పష్టం చేశారు.అధికారుల వివరాల ప్రకారం, 30 కిలోల వేరుశనగ విత్తనాల బస్తా పూర్తి ధర రూ.3,060 కాగా, ప్రభుత్వం రూ.1,224 సబ్సిడీ అందిస్తోంది. దీంతో రైతులు రూ.1,836 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.విత్తనాల సరఫరా అనంతరం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బు చెల్లించిన రైతులకు మాత్రమే పంపిణీ చేపడతారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయని రైతులకు విత్తనాలు అందజేయడం సాధ్యం కాదని అధికారులు పేర్కొన్నారు.అందువల్ల వేరుశనగ సాగు చేయాలనుకునే రైతులు ఆలస్యం చేయకుండా తమ సమీప రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకుని ప్రభుత్వ సబ్సిడీ ప్రయోజనాన్ని పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పలాస ఉద్దానములో జీడి వ్యాపారులు వస్తు సేవల పన్ను ఎగ్గొడుతున్నారు?

- కోట్లల్లో సర్కారుకు చెల్లించాల్సిన జెస్ట్ మనీ ఎగ్గొడుతున్నారు.
- జీఎస్టీ (వస్తుసేవలు పన్ను)పలాస ఉద్దానములో జీడి వ్యాపారులు కొందరు ఎగ్గొడుతున్నారు...
- కొన్న పిక్కలకు వర్తకులు రైతులకు రసీదులు ఇవ్వరు..
- ఎన్ని బస్తాలు జీడి పిక్కలు కొనుగోళ్లు చేస్తున్నారో తెలియని మాయ?
- నకిలీ ఇన్వాయిస్ లు తయారు చేసి లావాదేవాలాలు సాగిస్తున్న జీడి వర్తకులు
- కోట్ల రూపాయలు వరకు పన్ను ఎగవేస్తున్నారు
- పట్టించుకొని అధికారులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రజాస్వామ్యానికి.మరో పేరు తెచ్చుకున్న పలాస ఉద్దానము లో ప్రదాన జీవనాధారంగా పండిస్తున్న జీడి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చూస్తున్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది.. అంతే కాకుండా సర్కారుకు నిబంధనలు ప్రకారం జీఎస్టీ వస్తుసేవలు పన్ను చెల్లించాలని అన్న నిబంధనలు పలాస జీడి వ్యాపారులు. పాటించడం లేదనీ ఇక్కడ చర్చ జరుగుతుంది..ఇక్కడ కొన్న జీడి పిక్కలకు వర్తకులు రైతులకు రసీదులు ఇవ్వరు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..కూరగాయలు కొనే దుకాణాల్లో మాదిరిగా జీడి వ్యాపారులు రైతుల వద్ద కొన్న పిక్కలు కు బిల్లులు ఇవ్వడం లేదు.. దీంతో ఆయా జీడి పిక్కలు కొనుగోళ్ల వ్యాపారులు తమకు నచ్చిన విదంగా పిక్కలు కొనుగోళ్లు చేస్తూ వస్తూ సేవలు పన్ను చెల్లింపు ఎగ్గుడుతున్నారునిజానికి వ్యాపార పరిమాణాన్ని (టర్నోవర్) బట్టి జీడి వ్యాపారస్తులు తప్పనిసరిగా GST (వస్తు సేవల పన్ను) చెల్లించాలనీ.నిబంధన కూడా ఉంది.అయితే జీఎస్టీ చెల్లించకుండా వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరము. అని తెలిసిన మోసపూరిత గణాంకాలు తో సర్కారును దగా చేస్తున్నారు.దేశంలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ జీఎస్టీ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. కానీపలాసలో మాత్రము. జీడి వర్తకులు పాటించారు.జీఎస్టీ పరిమితులు మరియు నియమాలు ఇలా ఉన్నాయి. సాధారణ వ్యాపారస్తుల వార్షిక టర్నోవర్ రూ. 40 లక్షలు దాటితే జీఎస్టీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలి చిన్న వ్యాపారస్తుల కోసం "కాంపోజిషన్ స్కీమ్" కూడా అందుబాటులో ఉంది, దీని ద్వారా తక్కువ పన్ను సులభంగా చెల్లించవచ్చు. అయితే, నేరుగా రైతుల నుండి కొనుగోలు చేసే ముడి జీడి పిక్కలపై (రా క్యాషూ) ప్రభుత్వం 5 శాతం జీఎస్టీని విధించింది. కొంతమంది వ్యాపారు లు పన్ను ఎగవేతకు పాల్పడుతూ, నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించడం లేదా లావాదేవీలను పూర్తిగా లెక్కల్లో చూపకపోవడం వంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడుతుంటారు. జీఎస్టీ అధికారులు ఇలాంటి మోసాలను పసిగట్టి భారీ జరిమానాలు విధిస్తున్నారు.
మీ వ్యాపారానికి జీఎస్టీ అవసరమా లేదా అనే దానిపై మీకు ఏమైనా సందేహాలు ఉన్నాయా?
మీ వ్యాపార వార్షిక టర్నోవర్ సుమారు ఎంత ఉంటుంది?
మీరు కేవలం ముడి జీడి పిక్కలు కొంటున్నారా లేదా ప్రాసెస్ చేసిన జీడిపప్పు విక్రయిస్తున్నారనీది అధికారులు తనిఖీలు చేసి వాస్తవాలు బయటకు తేవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు...
ఉద్దాన పలాస లో కొనుగోలు చేస్తున్న జీడి పిక్కలు కొనుగోళ్లు వ్యాపారులు వస్తుసేవలు జీఎస్టీ చెల్లించకుండా జీడి పిక్కలకొనుగోలు చేస్తూ సర్కారుకు ఇటు రైతులకు మోసము చేస్తున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..

# అనుమతిలేని ప్రైవేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్




**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 07 :**మాల మహానాడు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదు, నాంపల్లి లో గల తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలనివినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రైవేట్ కళాశాలలో అనుమతులు లేకుండానే కళాశాలలో నడిపిస్తున్నారని అన్నారు. అదేవిధంగా రంగారెడ్డి డీఐఈఓ గారికి అనేకసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని అన్నారు. కళాశాలల యాజమాన్యాలు యదేచ్ఛగా రాజకీయ నాయకుల అండ ఉందని అంటున్నారన్నారు. ప్రభుత్వ కళాశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక పేద విద్యార్థులు నలిగిపోతుంటే, ప్రైవేట్ కళాశాలలో ఫీజుల దోపిడి పెరిగిపోతుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి మాల జగన్, డివిజన్ నాయకులు బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పర్వతాపూర్ గ్రామంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామ సభ

- గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- గ్రామ సభకు ముఖ్య అతిధిగా కొందుర్గ్ MPDO శ్రీరామ్ సర్ హాజరు
- తడి చెత్త పొడి చెత్తను విడిగా చేసి బుట్టలో వేయాలి
- గ్రామ సభలో పలుగొన్న గ్రామ సర్పంచ్ బోయ అశోక్ గారు



**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 08:** కొందుర్గ్ మండలం పర్వతాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బోయ అశోక్ అధ్యక్షతన సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పారిశుధ్యం పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది గ్రామ సభకి ముఖ్యఅతిథిగా కొందుర్గ్ మండల ఎంపీడీవో శ్రీరామ సార్ రావడం జరిగింది వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా చెత్తను వేరు చేసి పెట్టుకొని గ్రామపంచాయతీ ట్రాక్టర్లు వెయ్యాలని మరి ఇట్టి విషయం పైన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగింది కాబట్టి ప్రజలందరూ కూడా సుప్రీంకోర్టు ఆదేశాలను గమనించాలని తడి చెత్త పొడి చెత్త సానిటరీ ప్యాడ్ ఎలక్ట్రికల్ వస్తువులను వేరు చేసి వేయాలని కోరడం జరిగింది అదేవిధంగా దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఓటర్ లిస్ట్ సవరణ లో భాగంగారు ఎస్ ఐ ఆర్ అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది అదేవిధంగా గ్రామానికి వస్తున్నటువంటి మిషన్ భగీరథ నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని మిషన్ భగీరథ ఏఈ ముఖేష్ రెడ్డి తెలపడం జరిగింది అదేవిధంగా రైతులందరూ కూడా ఫార్మర్ రిజిస్టర్ చేసుకొని ఫర్టిలైజర్ ని పొందాలని అగ్రికల్చర్ ఏఈఓ వాసవి గారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరాములు సార్ గారు గ్రామ సర్పంచ్ గారు బోయ అశోక్ గారు మిషన్ భగీరథ రిషికేశ్ రెడ్డి గారు అగ్రికల్చర్ ఏఈ వాసవి గారు గ్రామ జిపిఓ ఆఫీసర్ శేఖర్ గారు ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి గారు కార్యదర్శి అరుణ గారు వార్డు సభ్యులు మరాఠీ సురేష్ గారు కాశ యాదయ్య గారు డబ్బు రాకేష్ గారు విద్య సాగర్ గారు సునీత గారు కర్రోళ్ల సరితా గారు ఆశా వర్కర్ మంజుల గారు అంగన్వాడి టీచర్ కాశ మాధవి గారు ఫీల్డ్ అసిస్టెంట్ జంగాయ్య గారు గ్రామస్తులు మల్లేష్ గౌడ్ వడ్ల అశోక్ అశోక్ గౌడ్ షేగా శ్యాంసుందర్ గారు మరాఠీ మల్లేష్ గారు ప్రజలు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాలుగొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దారి..

- బి.ఏ.ఎం కళాశాలలో నూతన కోర్స్ ప్రారంభం
- న్యూట్రిషన్, మైక్రోబయాలజీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్: డాక్టర్ ప్రభాకర్




**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 08:**షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని బి.ఏ.ఎం డిగ్రీ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను బీఎస్సీ విభాగంలో నూతన కోర్స్‌గా మైక్రోబయాలజీ, కెమిస్ట్రీ, న్యూట్రిషన్ అండ్ డైటిక్స్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కోర్సుకు సంబంధించిన కరపత్రాన్ని కళాశాల పూర్వ విద్యార్థి, ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అకాడమీషియన్ అవార్డు గ్రహీత, పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ సంగెమ్, కాంగ్రెస్ యువ నాయకులు దేవగిరి నవీన్ కుమార్, శ్రీను నాయక్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ సంగెమ్ మాట్లాడుతూ నేటి ఆరోగ్యకరమైన జీవన విధానంలో న్యూట్రిషన్ (పోషణ) కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సరైన పోషకాహారం ద్వారా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంతో పాటు మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో న్యూట్రిషన్, మైక్రోబయాలజీ వంటి కోర్సులకు దేశవ్యాప్తంగా మంచి ఉపాధి అవకాశాలు, డిమాండ్ ఉంటుందని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు దేవగిరి నవీన్ కుమార్, కళాశాల పూర్వ విద్యార్థులు శ్రీను నాయక్, గణేష్ నాయక్, వెంకటేష్, ప్రముఖ వ్యాపారవేత్త ఎలుకుర్తి నారాయణ సెట్, నీల రవీందర్, కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

# మట్కా స్థావరంపై పోలీసుల మెరుపుదాడి



**ప్రజావాణి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్, జూన్ 8:** జిల్లాలో అక్రమ మట్కా జూదం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీ చౌక్ ప్రాంతంలో కొనసాగుతున్న మట్కా స్థావరంపై పోలీసులు మెరుపుదాడి నిర్వహించి ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.4,910 నగదుతో పాటు ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ నికితా పంత్ ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దిన్ పర్యవేక్షణలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఈ దాడులు చేపట్టింది. విశ్వసనీయ సమాచారం మేరకు గాంధీ చౌక్ ప్రాంతంలో మట్కా జూదం నిర్వహిస్తున్న వారిపై ఆకస్మికంగా దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకుంది. అరెస్టైన వారిలో నదిగూడ గ్రామానికి చెందిన లక్ష్మణ్ (60), శివాపూర్‌కు చెందిన గులాం జిలానీ (67), వంజిరి గ్రామానికి చెందిన పిప్రే దేవాజీ (55), కౌసర్‌నగర్‌కు చెందిన సయ్యద్ షబీద్దీన్ (51), సెండే సురేష్ (36) ఉన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో అక్రమ జూదం, మట్కా మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# కాగజ్‌నగర్ 21వ వార్డులో ప్రత్యేక వార్డు సభ



**ప్రజావాణి, కొమురం భీమ్ జిల్లా జూన్ 8:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో సోమవారం ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈసందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడంతో పాటు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్వహించిన ఈ సమావేశంలో స్థానికులు తమ ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, సూచనలను అధికారులు నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేయడంతో పాటు వార్డు అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షాహీన్ సుల్తానా, 21వ వార్డు కౌన్సిలర్ దూసరి కృష్ణవేణి, శివ గౌడ్, మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజావాణి శాయంపేట :** పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. చాలామందికి చిన్న వయసులోనే బిపి షుగర్ థైరాయిడ్ వంటి వాటితో బాధపడుతున్నారని అన్నారు. తప్పకుండా అందరూ వాకింగ్ చేసి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. వాకర్స్ ఆధ్వర్యంలో సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పరకాల రఘు ఉపాధ్యక్షులు దేవయ్య ప్రధాన కార్యదర్శి బంక రమేష్, కుక్కల రమేష్, ఏఎంసి వైస్ చైర్మన్ రవీందర్, శ్రీహరి, సారంగపాణి, రంగు శ్రీనివాస్, సుధాకర్, జయప్రకాష్, సాంబమూర్తి పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 8 (ప్రజావాణి,)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (08.06.2026) శ్రీ ఉమామహేశ్వర భజన మండలి, కొలిమిగుండ్ల, నంద్యాల జిల్లా వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, శివశివశంకకరా, హరహరమహదేవ, పార్వతీ పరమేశ్వరా, శంభోశంభో, లింగాష్టకం, ఓంకార రూపిణి, శంకర శివా, పార్వతీతనయా, శివుడే దైవము, పరమేశ్వరీ జగదీశ్వరి మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైన వాటిని శివరామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామస్వామి, రామకృష్ణారెడ్డి, పెద్దయ్య, రాజు, చిన్నయ్య, రామలక్ష్మిరెడ్డి, కిరణ్, రామరావు తదితరులు ఆలాపించనున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# పాఠశాలల కుదింపు నిర్ణయాన్ని విరమించుకోవాలి: డీటీఎఫ్



**ప్రజావాణి,నంగునూరు,జూన్ 8:** ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించే ఆలోచనను విరమించుకోవాలని డీటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వారు నంగునూరులో మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తగ్గితే పాఠశాలలను మూసివేయడం పరిష్కారం కాదన్నారు. నాణ్యమైన బోధన కోసం పాఠశాలల్లో తగు సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్య బలోపేతానికి బడ్జెట్ నిధులు పెంచాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచి,ప్రభుత్వ పాఠశాలలను కుదిస్తామనడం సరైనది కాదన్నారు. పాఠశాలలను కుదించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.వెంకట రమణా రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, ఎస్ ప్రభాకర్ రెడ్డి జిల్లా బాధ్యులు, ఎనగందుల మనీష్ కుమార్, దేవర మల్లయ్య, ఇంద్రసేనారెడ్డి,రాములు, శ్రావణ్ కుమార్, సంపత్ రెడ్డి, బి.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సామాన్యుడి నెత్తిమీద 'గుది'బండ

- పెరిగిన వంట గ్యాస్ ధరలతో ప్రజలు సతమతం.
- ఇప్పటికే నిత్యవసర సరకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.





**సిద్దిపేట జిల్లా. రాయపోల్ జూన్ 7 ( ప్రజావాణి):** గ్యాస్ సరఫరా ధరలు వినియోగదారులలో ప్రతిరోజు టెన్షన్ పెంచుతున్నాయి. సామాన్యుడు నిత్యావసర సరుకుల ధరల పెంపుదలతో ఇప్పటికే సతమాతమవుతున్న పరిస్థితులలో కేంద్రం ఒక్కసారిగా గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్యుడు గ్యాస్ ను కొనలేని పరిస్థితి ఏర్పడుతుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తల నేపథ్యంలో దేశంలో వంటగ్యాస్ ధరలు భారీగా పెరగడంతో అదే సమయంలో పంట గ్యాస్ సిలిండర్ బుకింగ్ పరిమితుల పైన కూడా ఆంక్షలు విధించడం జరిగింది. అటు కమర్షియల్ గ్యాస్ సరఫరా సమస్యతో హోటల్లు ఇప్పటికే మూతబడుతున్న పరిస్థితి ఏర్పడింది. మళ్లీ ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సామాన్యుడి నెత్తిమీద ఒక్కసారిగా గ్యాస్ ధర పెంచడంతో ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది.నిత్యాసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్యుడు సతమాతమవుతున్న పరిస్థితుల్లో అంతర్జాతీయ చమురు సంస్థ వినియోగదారులకు తీవ్ర షాక్ ఇచ్చి గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ ధర మరోసారి పెంచి చమురు మార్కెటింగ్ కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఆదివారం నుండి పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరల అమలు అయ్యేలా నిర్ణయం తీసుకున్నాయి. ప్రతి సిలిండర్ పై 29 రూపాయలు పెంచుతున్నట్లు సంస్థలు ప్రకటించాయి గడిచిన మూడు నెలల కాలంలో గ్యాస్ ధరలు రెండుసార్లు పెరగడంతో సామాన్యుడు గ్యాస్ కు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.కేంద్ర ప్రభుత్వ మన అనాలోచిత నిర్ణయం వల్లనే ఈ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని విశ్లేషకుల అభిప్రాయం. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యుడు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అటు నిత్యవసర వస్తువుల ధరలు మరియు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ తదితర ధరలు పెరగడంతో సామాన్యుని పై మోయలేని భారం ఏర్పడుతుందని అందుకు కేంద్ర ప్రభుత్వమే ఒక సత్వర నిర్ణయం తీసుకొని సామాన్యునిపై భారం పడకుండా ప్రభుత్వమే ఆలోచన చేయాలని రాజకీయ విశ్లేషణకుల అభిప్రాయం.ఏదేమైనాప్పటికీ మొత్తానికి ఏది జరిగినా అది ప్రజల పైన భారం పెట్టే పరిస్థితి ప్రభుత్వాలకు అలవాటైపోయిందని సామన్య ప్రజల అభిప్రాయం.

# విద్యాశాఖ అండతోనే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

- అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న బాబు, ఎండీ.అన్వర్




**మేడిపల్లి జూన్ 08( మన ప్రజావాణి)** అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి చిన్న బాబు,ఎండీ.అన్వర్ అన్నారు.ఈ మేరకు సోమవారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల వారు విద్యా వ్యాపారం చేస్తూ అక్షరాలతో లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని మేడ్చల్ జిల్లాలో బీటెక్ ఫీజుల కంటే ఎల్ కే జి ఫీజులే ఎక్కువగా ఉన్నాయని,అడ్మిషన్ ఫీజు పేరుతో అయిదు వేల 20,00వేల వరకు వసూలు చేస్తున్నారని,నిబంధనలకు విరుద్ధంగా టెక్నో,ఈ టెక్నో, ఒలంపియాడ్,వరల్డ్ అని హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే అనేక పాఠశాలలో పాఠశాలల ఆవరణలోనే వచ్చే విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అమ్ముతున్నారని,ఫీజుల నియంత్రణ లేదని మౌలిక వసతుల కల్పనలేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారులే వత్తాసు పలుకుతున్నారు. మేడ్చల్ జిల్లాలో నిబంధన విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహణలో ఉన్న, ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని అనుమతి లేని పాఠశాల పేర్లు బహిర్గతం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ ఛాంబర్ ముట్టడిస్తామని,ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి,చిన్న బాబు,ఎండీ.అన్వర్ హెచ్చరించారు

# 9 నెలల గ్రీవెన్స్ దరఖాస్తు చింతకానిలో చిక్కుందా..?

- ఓపంచాయతీ ఎంక్వయిరీ రిపోర్టు జిల్లా కేంద్రానికి చేరేది ఎన్నాళ్లకు..?
- నాడు ఓ పంచాయతీ కార్యదర్శి నేడు ఎంపీ ఓ నిర్లక్ష్య వైఖరిపై బాధితుల అసహనం
- సాక్షాత్తు మంత్రి ప్రజాదర్బార్ ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకొని జిల్లా అధికారులు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి రేకుల షెడ్డు వ్యవహారంలో నాటి పంచాయతీ కార్యదర్శి అవినీతి అక్రమాలకు పాల్పడి అక్రమాలకు పాల్పడినట్లు సాక్షాత్తు జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ధ్రువీకరించి రెండు దఫాలుగా విచారణ చేసి తదుపరి చర్యల కోసం మరో నివేదిక కావాలంటూ చింతకాని ఎంపీ ఓ ను ఆదేశించి నెలలు గడుస్తున్నట్లు తెలిసింది. గత నెలలో రిపోర్టు తప్పుడు తడకలుగా ఉన్నట్లు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం వెనక్కి తిప్పి పంపినట్లు తెలిసింది. మళ్లీ నివేదిక స్పష్టంగా అందజేయాలంటూ ఐదు రోజులు గడువు విధించి నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ సంబంధిత చింతకాని మండల పంచాయతీ అధికారిని నేటికీ రిపోర్టు అందించకపోవడం పట్ల పలు విమర్శలు ఆరోపణలు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఇటీవల పాలేరు నియోజకవర్గంలోని ఓ మండలానికి బదిలీపై వెళ్లిన కొన్ని గంటల్లో మళ్లీ చింతకాని మండల పంచాయతీ అధికారినిగా ఉత్తర్వులు తీసుకొచ్చుకున్నట్లు తెలిసింది. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో నాటి కలెక్టర్ కు నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామానికి చెందిన బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర ఆధారాలతో పలు సంచలన కథనాలు అందించిన సంగతి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అధికార యంత్రాంగాలకు తెలిసిందే. 2009 2010 సంవత్సరంలో పందిళ్ళపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన బండి నాగేంద్రబాబు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి రెండు దశలో విచారణ చేసినట్లు అధికారులే అంగీకరిస్తున్న వేళ జిల్లా పంచాయతీ అధికారులు ఇచ్చిన ఆదేశాలను నేటికీ మండల పంచాయతీ అధికారిని పాటించకపోవడం పట్ల పలువురు మండల ప్రజలు బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నేలకొండపల్లి మండలం గువ్వల గూడెంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డికి బాధితులు వినతి పత్రం సమర్పించి సమస్యను విన్నవించడంతో వేదికపై ఉన్న కలెక్టర్ను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పందిళ్ళపల్లి వ్యవహారంలో అందిన నివేదికల ఆధారంగా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాటి పంచాయతీ కార్యదర్శి మరియు నేటి మండలపంచాయతీ అధికారినిపై చర్యలు తీసుకోవాలని బాధితులు మండల ప్రజలు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై సోమవారం బాధిత కుటుంబ సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి రాంబాబును కలిసి పందిళ్ళపల్లి వ్యవహారంపై ఎంపిఓ వ్యవహరిస్తున్న తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి ఎల్లుండి సాయంత్రం కల్లా నివేదిక అందజేయాలంటూ చింతకాని మండల పంచాయతీ అధికారిని ఆదేశించి ఈ మేరకు చర్యలు తీసుకోవాలంటూ కార్యాలయం పరిపాలన అధికారికి ఆదేశాలు జారీ చేశారని తెలిసింది.

# మళ్లీ అదే నిర్లక్ష్యం - మళ్లీ అదే ప్రమాదం

- తిరుమలగిరిలో మరోసారి కరెంట్ షాక్ - గోమాత మృతి, అధికారులపై రైతుల ఫైర్






**రేగొండ మండల రిపోర్టర్, జూన్08( ప్రజావాణి):-** రేగొండ మండలం తిరుమలగిరి గంట అనిల్ చెందిన ఆవు గ్రామ శివారులో ఇదివరకు పేపర్‌లో వేసినా అధికారులు పట్టించుకోని కారణంగా మళ్లీ అదే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరో గోమాత బలైంది.కొన్ని నెలల క్రితం ఇదే ప్రదేశంలో కిందికి వేలాడుతున్న ట్రాన్స్‌ఫార్మర్ గురించి " ప్రజావాణి న్యూస్"లో కథనం ప్రచురించాం. పలుమార్లు AE, DEలకు ఫిర్యాదు చేసినా విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదు. ఫలితంగా మంగళవారం తిరుమలగిరికి చెందిన ఓరువల రాజుకు చెందిన రూ.40,000 విలువైన ఆవు మేతకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెంది. చుట్టూ గడ్డి కాలిపోయి ఉండటం షాక్ తీవ్రతను తెలియజేస్తోంది.రైతుల ఆగ్రహం ఇదే న్యూస్ మళ్లీ రాయాల్సి వస్తుందని అనుకోలేదు. ముందే హెచ్చరించాం, రాశాం, మొత్తుకున్నాం. అయినా అధికారులు కళ్లు తెరవలేదు. ఇప్పుడు ఒక ప్రాణం పోయింది. రేపు మనిషి పోతే ఎవరు బాధ్యులు?అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఆ ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని, బాధ్యులైన అధికారులపై సస్పెన్షన్ వేటు వేయాలని, మృతి చెందిన ఆవు యజమానికి పూర్తి నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే రోడ్డెక్కి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి శ్రీధర్ బాబు స్ట్రాంగ్ కౌంటర్ -- పార్ట్ 2

● ఐ టి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 08**రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా మద్దతు ధరతో పాటు అర్హులైన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేపడుతోంది.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేయాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తోంది.జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరుపుతోంది. రాజకీయ విమర్శల కోసం వాస్తవాలను వక్రీకరించడం తగదు.
హరీష్ రావు గారూ... 2014, 2018 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలను ఒకసారి పరిశీలించండి. అందులోని ఎన్ని హామీలను పూర్తిగా అమలు చేశారో ప్రజలకు వివరించండి.రైతుబంధును నిలిపివేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అర్హులైన ప్రతి రైతుకు 'రైతు భరోసా'ను పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపడుతున్నాం.వ్యవసాయానికి మరింత నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతోనే 'రైతు డిస్కం' ప్రతిపాదన తీసుకొచ్చాం. రైతులకు ఉచిత విద్యుత్‌ను నిలిపివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు.
రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలపై అసత్య ప్రచారాలు చేయడం బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా మీకు తగదు.
సింగరేణిపై అసత్య ప్రచారాలు మానుకోవాలి
సింగరేణి అంశంపై పూర్తి అవగాహనతో మాట్లాడితే మంచిది.
2014లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక, ప్రభుత్వ రంగ వ్యతిరేక ఎంఎండీఆర్ ఎం డీ ఆర్ చట్టానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు తెలిపింది నిజం కాదా?
బొగ్గు గనుల వేలం ప్రక్రియలో సింగరేణి పాల్గొనకుండా అడ్డంకులు సృష్టించి, ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించింది మీ ప్రభుత్వమే కాదా?
కోయగూడెం బ్లాక్- సత్తుపల్లి బ్లాక్-వంటి విలువైన బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా పోవడానికి కారణం ఎవరు?
ఈ పరిణామాల వల్ల సంస్థ భవిష్యత్తులో వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడలేదా?
మీ పదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బొగ్గు, విద్యుత్ బకాయిలను సింగరేణికి చెల్లించకుండా సంస్థపై ఆర్థిక భారం మోపింది మీ ప్రభుత్వమే కాదా? శ్రీరాంపూర్ సభలో ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటి?
అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన కింది హామీల్లో ఎన్ని అమలయ్యాయో ప్రజలకు చెప్పాలి.10,000 కొత్త కార్మిక క్వార్టర్ల నిర్మాణం కొత్త బొగ్గు గనుల ప్రారంభం మారు పేర్ల సమస్య పరిష్కారం డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు
కార్మిక సంక్షేమానికి ప్రత్యేక చర్యలు మీ హయాంలో ఓబీ (ఓబీ ) టెండర్లలో రాజకీయ జోక్యం జరగలేదా ప్రస్తుతం పనిచేస్తున్న అనేక ఓబీ కాంట్రాక్టర్లు బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్నవారు కాదా?ప్రైవేట్ బొగ్గు డిపోలకు అనుమతులు ఇచ్చింది మీ ప్రభుత్వమే కాదా నేటి మెడికల్ బోర్డు వ్యవస్థ సంక్షోభానికి, రాజకీయ జోక్యాలకు కారణం ఎవరు 2023 గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల వ్యతిరేకతను ఎదుర్కొని పోటీ చేయడానికి కూడా ముందుకు రాని మీరు ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించడం విడ్డూరం.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత:
సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాగా మొదటి సంవత్సరం రూ.5,000, తదుపరి సంవత్సరం రూ.5,500 చెల్లింపు డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు శాశ్వత కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా అమలు బీసీ లైజనింగ్ అధికారుల నియామకం సింగరేణి భవిష్యత్తు కోసం సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం బొగ్గుపై ఆధారపడకుండా ఇతర ఖనిజ రంగాల్లో విస్తరణ చర్యలు ఉత్పత్తి, రవాణా, ఆర్థిక పనితీరులో రికార్డు స్థాయి పురోగతి 2014 నుంచి సింగరేణిలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణకు మేము సిద్ధంగా ఉన్నాం. వాస్తవాలు వెలుగులోకి రావాలి.

# ముున్సిపలిటిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి:

● జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**పరకాల,జూన్ 08(ప్రజావాణి):**పరకాల మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.పరకాల మున్సిపల్ కమిషనర్‌గా గ్రూప్-1 అధికారి పోతరాజు పవన్ ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో విధుల నిర్వహణ, మున్సిపాలిటీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్ర అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, మౌలిక వసతుల కల్పన, ఇంటి నంబర్ల కేటాయింపు, పట్టణ ప్రణాళిక, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, అక్రమ నిర్మాణాల నియంత్రణ, వివిధ గ్రాంట్ల కింద నిధుల వినియోగం తదితర అంశాలపై కలెక్టర్ విస్తృతంగా సమీక్షించారు.మున్సిపల్ సేవలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సేవలను నిర్దేశిత గడువులోగా అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.వీధి దీపాల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన కమిషనర్ పోతరాజు పవన్ పట్టణ అభివృద్ధి, ప్రజాసేవలకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఏఈ రవీందర్, టీపీఎస్ సుమన, టీపీబీఓ సందీప్, జూనియర్ అకౌంట్స్ అధికారి అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గో ఎయిర్‌పోర్ట్ కోసం సారవంతమైన భూముల సేకరణను విరమించుకోవాలని డిమాండ్

- పచ్చని ఉద్దానం లోకార్గో ఎయిర్ పోర్టు వద్దు.
- నగరంపల్లిలో కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణం చేయండి
- వంశధార నుంచి సాగునీరు ఇచ్చేందుకు క్రుషి చేస్తా
- పలాస టౌన్ హాల్లో కూటమి సర్కార్ వైఫల్యాలు పై తీవ్ర విమర్శలు ఉన్నాయి
- మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు స్పష్టము





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస-కాశీబుగ్గలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన టౌన్ హాల్ సదస్సులో పలాస నియోజకవర్గంలోని వివిధ వర్గాలకు చెందిన నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, దళిత నాయకులు, ప్రజా సంఘాల సభ్యులు, మేధావులు, మీడియా ప్రతినిధులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సమస్యలు మరియు కార్గో ఎయిర్‌పోర్ట్ అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి సమాంతరంగా కొనసాగాయని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజలు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రత్యక్షంగా లబ్ధి పొందారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో నిరాశ నెలకొందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైద్య సేవలు కూడా సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షసాధింపు రాజకీయాలు మినహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూపిస్తూ ప్రస్తుత పాలకులు ప్రచారం చేసుకోవడం తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీలేదని ఎద్దేవా చేశారు. పలాస నియోజకవర్గంలో కూడా ప్రజలు ఆశించిన మార్పు కనిపించడం లేదని, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు రత్నాల భీమరావు మాట్లాడుతూ, కార్గో ఎయిర్‌పోర్ట్ పేరుతో మెట్టూరు, రాంపురం, చీపురుపల్లి, బేతాళపురం తదితర ప్రాంతాల్లో సుమారు 1500 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూములను రైతుల అభిప్రాయాలు తీసుకోకుండా సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న కుటుంబాలకు ఈ భూములే జీవనాధారమని, భూములు కోల్పోతే వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.
ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా భూములు సేకరించడం అన్యాయమని అన్నారు. రైతులు, ప్రజా సంఘాలు సూచిస్తున్నట్లుగా ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించి అక్కడ నిర్మాణం చేపట్టాలని కోరారు.పలాస నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత పండా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. మహిళలపై దాడులు, వేధింపులు, నేరాలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు నియంత్రణ లేకుండా సాగుతున్నాయని, అధిక ధరలకు విక్రయాలతో పాటు అదనపు వసూళ్లు కూడా జరుగుతున్నాయని విమర్శించారు.బడి, గుడి, గ్రామాల పరిసర ప్రాంతాల్లో కూడా మద్యం అందుబాటులో ఉండటం వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్నారు. మహిళలకు సంవత్సరానికి రూ.15,000 ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళా సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.సీనియర్ పాత్రికేయులు మహారణ మాట్లాడుతూ, రైతులకు సాగునీటి సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని అన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ సహా అనేక సాగునీటి ప్రాజెక్టుల విషయంలో స్పష్టత లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న మీడియాపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మీడియా ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందని, ప్రజల గొంతుకగా నిలుస్తుందని చెప్పారు.కార్గో ఎయిర్‌పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు కోమర వాసు మాట్లాడుతూ, 2024 నవంబర్ 9వ తేదీన కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన వెలుగులోకి వచ్చిన నాటి నుండి ఉద్దానం ప్రాంత ప్రజలు ఉద్యమం ప్రారంభించారని తెలిపారు. రైతులు, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులపై కేసులు నమోదు చేసి ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించినప్పటికీ ప్రజలు వెనక్కి తగ్గలేదన్నారు.పచ్చని వ్యవసాయ భూములు నాశనం కాకుండా కాపాడుకోవడమే తమ లక్ష్యమని, రైతుల జీవనాధారాన్ని కాపాడుకునేందుకు చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా ప్రభుత్వం ముందుకు సాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సవర నీలకంఠం మాట్లాడుతూ, మందస మండలంలో వేలాది గిరిజన కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వేలాది మంది గిరిజనులకు భూ హక్కుల పట్టాలు పంపిణీ చేశారని, గృహాలు, రహదారులు, విద్యా సదుపాయాలు కల్పించారని గుర్తుచేశారు. ప్రస్తుతం గిరిజనుల సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. ఆదివాసీ వికాస్ పరిషత్ నాయకుడు సవర జగన్ మాట్లాడుతూ, గిరిజన రైతులకు సాగునీరు, రహదారులు, మౌలిక వసతులు ఇప్పటికీ అందుబాటులో లేవన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకోగా, ప్రస్తుత ప్రభుత్వం ఆ కార్యక్రమాలను కొనసాగించడంలో విఫలమైందని విమర్శించారు. మందసలో గిరిజన భవనం నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాయిలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, దళితుల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఘటనలు పెరుగుతున్నాయని, పలాస నియోజకవర్గంలో కూడా దళితులపై వివక్ష, వేధింపులు పెరిగాయని ఆరోపించారు. దళితుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అన్యాయాలకు వ్యతిరేకంగా దళిత సమాజం సంఘటితంగా పోరాడుతుందని తెలిపారు.ఈ టౌన్ హాల్ సదస్సులో పాల్గొన్న వివిధ వర్గాల ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల భూముల పరిరక్షణ, కార్గో ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన, మహిళల భద్రత, గిరిజన మరియు దళిత సంక్షేమం, వైద్య మరియు విద్యా సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# జనతా ట్రస్ట్ ఆర్థిక సాయం





**చెన్నారావుపేట జూన్ 8 ప్రజావాణి :**మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన చీకటి చిరంజీవి కుమారుడు సాయి గుండె ఆపరేషన్ చేయించుకుని, హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబం గురించి తెలుసుకున్న జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, సభ్యులతో కలిసి ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం బాధితుడి కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రంజిత్, మనీష్, విఘ్నేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు?

- రాజకీయ ఒత్తిళ్లతో అర్హుల జాబితాలో మార్పులు..
- అర్హులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి..
- శాయంపేటలో లబ్ధిదారుల ఎంపికపై బాధితుల ఆరోపణలు..



**పరకాల , జూన్ 08 ( ప్రజావాణి):**ఎస్సీ కార్పొరేషన్ 2025-26 ఆర్థిక సహాయ పథకాల కింద ఎలక్ట్రానిక్ స్కూటీలు, ఆటోలు, పాడి గేదెల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శాయంపేట మండలానికి చెందిన బాధితులు హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.మండలంలోని 18 గ్రామాలకు సంబంధించి 50 యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మొదట ప్రభుత్వ నిబంధనలు, సివిల్ స్కోర్ ఆధారంగా రూపొందించిన అర్హుల జాబితాను స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో మార్చివేశారని వారు ఆరోపించారు. అర్హతలున్న పేదల పేర్లు తొలగించి, పలుకుబడి కలిగిన వ్యక్తులు, ప్రజాప్రతినిధుల అనుచరుల పేర్లు చేర్చినట్లు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపి, మార్పులకు గురైన జాబితాను రద్దు చేసి, మొదట రూపొందించిన అర్హుల జాబితా ప్రకారమే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ కొమ్ముల సతీష్ కుమార్, రేణుకుంట్ల భరత్, తుడుం రవీందర్, గజ్జి శంకర్ తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# యాదాద్రి కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేసి టెండర్ వేయాలి...

● రెవెన్యూ అండ్ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కి వినతి పత్రం అందజేత.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 08**యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో యాదగిరి గుట్ట కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేసి వెంటనే టెండర్లు వేయాలని హైదరాబాద్ లో గల రెవెన్యూ అండ్ ఎండో మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అతి తక్కువ కిరాయితో కొండపైన దుకాణాలు నిర్వహిస్తూ వాటిని రెన్యువల్ చేసుకుంటూ కొత్తవారికి అవకాశం ఇవ్వకుండా అధిక రేట్లకు అమ్ముతూ భక్తులను ఇబ్బంది పెడుతున్నటు వంటి వర్తకసంఘాన్ని తక్షణమే రద్దు చేస్తూ నూతన టెండర్లు వేయాలని కోరడం జరిగింది. గతంలో కేవలం 30 , 40 షాపులే ఉండేవి. ఇప్పుడు వాటిని 114 షాపులుగా పెంచారు. రాజకీయ , అధికార బలం తోటి ఇష్టం వచ్చిన విధంగా ఈ షాపులను కేటాయిస్తున్నారు. స్వామి వారి దేవస్థానం అభివృద్ధి లో భాగంగా వీళ్లు ఎటు వంటి ఆస్తులు కోల్పోలేదు , స్వామి వారి కోసం ఎంతో మంది వారి ఇండ్లను భూములను కోల్పోయారు. వారికి ఎటువంటి న్యాయం జరగలేదు. గత ప్రభుత్వం వీరికి కొండక్రింద నూతనంగా కొన్ని కోట్లు ఖర్చు చేసి షాప్ లను నిర్మించడం జరిగింది. ఇట్టి వర్తక సంఘం వల్ల దేవ స్థానానికి , భక్తులకు నష్టమే తప్ప లాభం లేదు..కావున తక్షణమే వర్తక సంఘాన్ని రద్దుచేసి స్థానికులకు అందుబాటులో ఉండే విధంగా టెండర్లు వేయాలని కోరడం జరిగింది. గత నెల 31.05.26 వరకు వారికి గడువు ముగిసిన ఒక నెల వారికి మళ్ళీ అవకాశం ఇవ్వడాని తీవ్రంగా వ్యతిరేకి ఇచ్చుటం జరిగింది. ఆ విధంగా చేయడం వాళ్ళ దేవస్థానంకు ఆదాయం గండి పడుతుందని వాటిని కచ్చితంగా టెండర్లు వేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాట బత్తిని ఆంజనేయులు , పల్లపు బాలయ్య , దేవపూజా అశోక్ , మాటూరి బాలయ్య , బండి అనిల్ , కర్రె ప్రవీణ్ , పులగం విజయ్ , బీమగాని శ్రీనాథ్ , తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ డ్రామా బట్టబయలు..

● మహిళపై కేసు నమోదుచేసిన పోలీసులు



**బెజ్జంకి, జూన్ 8 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూర్ గ్రామంలో జరిగినట్లు ప్రచారం జరిగిన దోపిడీ ఘటన అసత్యమని పోలీసుల విచారణలో తేలింది. గ్రామానికి చెందిన బోనాల పద్మ తన ఇంట్లోకి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి కత్తులతో బెదిరించి దాడి చేసి, బంగారు ఆభరణాలు మరియు రూ.30 వేల నగదును దోచుకెళ్లారని, గ్రామ సర్పంచ్ ద్వారా పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే బెజ్జంకి సిఐ విద్యాసాగర్, బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి క్లూస్ టీమ్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థల పరిస్థితులు, బాధితురాలి వాంగ్మూలం, స్థానిక సమాచారం తదితర అంశాలను పరిశీలించగా ఆమె తెలిపిన వివరాల్లో అనేక విరుద్ధతలు గుర్తించారు.లోతైన విచారణలో బాధితురాలు గతంలో తన అసలు బంగారు ఆభరణాలను విక్రయించి, వాటి స్థానంలో నకిలీ ఆభరణాలు పెట్టుకున్నట్లు బయటపడింది. ఈ విషయం భర్తకు తెలియకుండా ఉండేందుకు గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీ చేసినట్లు తప్పుడు కథనం సృష్టించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడైంది. తన శరీరంపై ఉన్న స్వల్ప గాయాలను కూడా దోపిడీ జరిగినట్లు చూపించేందుకు ఉపయోగించినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులను తప్పుదారి పట్టించే ఉద్దేశంతో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు బోనాల పద్మపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.వ్యక్తిగత కారణాలతో తప్పుడు ఫిర్యాదులు చేసి పోలీసు వ్యవస్థను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బెజ్జంకి పోలీసులు హెచ్చరించారు.

# యశ్ 'టాక్సిక్' నుంచి స్పెషల్ వీడియో..

## దర్శకురాలి ప్రతిభకు ఫిదా అవుతున్న ఫ్యాన్స్

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. తాజాగా ఈ చిత్ర దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఒక ప్రత్యేకమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియోను విడుదల చేసి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



ఈ బీటీఎస్ వీడియోలో దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తనదైన శైలిలో చిత్రాన్ని ఎలా తెరకెక్కిస్తున్నారో చూపించారు. భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నప్పుడు ఆమె కమాండింగ్ ప్రెజెన్స్, నటీనటుల నుంచి నటనను రాబట్టుకుంటున్న తీరుతో పాటు భారీ సిబ్బందిని ఎంతో నమ్మకంతో, కచ్చితత్వంతో నడిపిస్తున్న విధానం ఆకట్టుకుంటోంది. ఈ వీడియోతో పాటు, "ప్రతి షాట్ ప్రత్యేకంగా ఉండటం వెనుక, సంభాషణల కన్నా మౌనమే ఎక్కువ చెప్పడం వెనుక ఆమె ఉన్నారు! హ్యాపీ బర్త్‌డే గీతూ మోహన్‌దాస్" అంటూ చిత్ర బృందం ఒక సందేశాన్ని జోడించింది. ఈ వీడియో కేవలం మేకింగ్ విజువల్స్ మాత్రమే కాకుండా సినిమా ఎంత భారీ స్థాయిలో నిర్మాణం జరుపుకుంటోందో కూడా తెలియజేస్తోంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇంతటి భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు డైరెక్ట్ చేయడం చాలా అరుదు. గీతూ మోహన్‌దాస్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఈ ప్రాజెక్టును ముందుండి నడిపిస్తూ, సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న విషయంలోనూ పాలుపంచుకుంటున్నారు.

'టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' పేరుతో వస్తున్న ఈ సినిమాలో యశ్‌తో పాటు నయనతార, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషి, రుక్మిణీ వసంత్, తారా సుతారియా వంటి ప్రముఖ తారలు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కాగా, ఇటీవలే 'సినిమాకాన్' ఈవెంట్‌లో ఈ చిత్రానికి గ్లోబల్ డిస్ట్రిబ్యూటర్ల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో సినిమాను మరింత విస్తృతంగా అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసేందుకు వీలుగా రిలీజ్ డేట్‌ను వాయిదా వేసిన సంగతి తెలిసిందే. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.





# అభిమానులతో కలసి పెద్దిని వీక్షించిన రామ్‌చరణ్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన నటించిన 'పెద్ది' చిత్రాన్ని ఆదివారం రాత్రి చిత్రబృందం, అభిమానులతో కలిసి వీక్షించారు. సినిమాకు వస్తున్న స్పందన, పలు సన్నివేశాలకు ప్రేక్షకులు కనెక్ట్ అయిన తీరును గమనించిన ఆయన ఒకింత భావోద్వేగానికి లోనై కంట తడిపెట్టుకున్నారు. కొన్ని సన్నివేశాలకు ఆడియన్స్ రియాక్ట్ అయిన తీరు చూసి ఆనందించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వెంకట సతీశ్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.236 కోట్లు కలెక్ట్ చేసింది. మొదటి మూడు రోజులు థియేటర్ల దగ్గర అభిమానులు హవా కొనసాగగా, వీకెండ్ నుంచి ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. మరో పక్క జాన్వీకపూర్ పోషించిన పాత్రపై టోల్రింగ్ జరగగా దర్శకుడు క్షమాపణ చెప్పి అభ్యంతరకర సన్నివేశాలను తొలగిస్తామని తెలిపారు.

# 'సింగ్ గీతం'.. 20 ఏళ్లప్పుడు విన్న కథ, 70 ఏళ్లకు చూస్తున్నా: కమల్ హాసన్



లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందిన వెరైటీ కథా చిత్రం 'సింగ్ గీతం'. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా బ్యానర్లపై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో ఆయాన్, అహల్యా బమ్రూ, శాలిని కొండెపుడి ప్రధాన పాత్రలు పోషించారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఈ సినిమా జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో, చెన్నైలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరై, దర్శకుడు సింగీతంతో తనకున్న అనుబంధాన్ని, ఆయన ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ, "మాయాబజార్ నుంచి ఇప్పటి సింగ్ గీతం వరకు సింగీతం గారిలో మార్పు లేదు. సినిమా ఆయనతోనే ఉంది. ఇది చాలా అరుదు. నాకు 20 ఏళ్లు ఉన్నప్పుడు ఆయనతో పనిచేయడం మొదలుపెట్టాను. ఆయన సినిమాకు నిర్మాతగా, సహాయ దర్శకుడిగా కూడా పనిచేశాను. చాలా ఏళ్ల క్రితం ఆయన నాకు రెండు కథలు చెప్పారు. ఒకటి 'పుష్పక విమానం'గా వచ్చింది. ఇప్పుడు రెండో కథ 'సింగ్ గీతం'గా రాబోతోంది. అప్పుడు నాకు 20 ఏళ్లు, ఇప్పుడు 70. ఇన్నాళ్లకు ఆ సినిమాను చూడబోతున్నాను. కొన్ని ఆలోచనలు, కథలు టైమ్‌లెస్‌గా ఉంటాయి. సింగీతం గారి కథలు అలాంటివే" అని అన్నారు. సింగీతంతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకుంటూ, "పుష్పక విమానం సినిమాను ఫైవ్‌స్టార్ హోటల్‌లో, పూర్తిగా ఏసీలో తీశామని గర్వంగా చెప్పుకుంటాం. అలాగే 'ముంబై ఎక్స్‌ప్రెస్' చిత్రాన్ని కూడా ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. సింగీతం గారు ఇప్పటి జెన్జీ కంటే ముందుంటారు. ఆయనకు సహాయ దర్శకుడిగా ఉండటానికి నేను ఇప్పటికీ ఇష్టపడతాను. 'సింగ్ గీతం' సినిమాను నేనే నిర్మించిన భావన కలుగుతోంది. ఇది రాజ్ కమల్ ఫిల్మ్స్ నిర్మించి ఉంటే బాగుండేదని అనిపించే చిత్రాల్లో ఒకటి. మూడు నెలల ముందే చెప్పి ఉంటే, నేను కూడా యూనిట్‌లో భాగమై ఉండేవాడిని" అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. సినిమా పట్ల ప్యాషన్ ఉండాలని చెబుతూ, "సినిమా అనేది ప్యాషన్‌తో చేయాల్సిన పని. అలా చేస్తేనే పుష్పక విమానం లాంటి ఊహించని విజయాలు వస్తాయి. ఆ ప్యాషన్‌ను మనం సింగీతం గారి నుంచి నేర్చుకోవాలి. ఈ సినిమాను అంత ప్యాషన్‌తో నిర్మిస్తున్న వైజయంతి మూవీస్, స్వప్న గారికి ధన్యవాదాలు. 'సింగీతం' గారి పేరును చాలామంది 'సంగీతం' అని తప్పుగా పలుకుతారు. కానీ ఈ సినిమాతో ఆ కన్ఫ్యూజన్ పోతుంది. ఇకపై అందరూ 'సింగీతం' అనే సరిగ్గా పిలుస్తారు" అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ముగించారు

# అలాంటి పాత్రలకు మమ్మల్ని ఎందుకు నిందిస్తారు?: డింపుల్ హయతి ఆవేదన

మనకు మంచి సినిమాలు, మెరుగైన అనుభవాలు అవసరమని పిలుపు టాలీవుడ్ నటి డింపుల్ హయతి సినీ పరిశ్రమలో హీరోయిన్లకు ఇస్తున్న పాత్రలపై, వారిని నిందించే ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలహీనమైన పాత్రలు చేసినందుకు నటీమణులను నిందించడం సరికాదని, అసలు తప్పు అలాంటి పాత్రలే అమ్ముడవుతాయని నమ్మే వ్యవస్థది, దర్శకనిర్మాతలదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'పెద్ది'లో జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్ కు ఇచ్చిన పాత్రపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో డింపుల్ హయతి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

"ఈ రోజు మనం నటీమణుల పాత్రలు ఎలా రాస్తున్నారు అనే దాని గురించి మాట్లాడుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక పాత్ర చేసిన తర్వాత వెంటనే ఆ నటిని నిందించే ధోరణి కనిపిస్తోంది. కానీ, దయచేసి నటిని నిందించకండి. వ్యవస్థను, మేకర్స్‌ను నిందించండి. ఎందుకంటే, ఏది అమ్ముడుపోతుందని వారు నమ్ముతారో, అలాంటి పాత్రలనే సృష్టిస్తారు. మేము నటీనటులుగా, మాకు లభించిన అవకాశాల పరిధిలోనే పనిచేస్తాం. వాటితోనే పెద్ద సినిమాలు చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశిస్తాం. ఒకవేళ పాత్రలు బలంగా లేకపోతే, ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన నటిపై కాకుండా, ఆ కథను రాసిన రచయితలు, తీసిన దర్శకులపైనే ఎక్కువగా ఉంటుంది.

దురదృష్టవశాత్తు, మేము పోషించే పాత్రల వల్ల మమ్మల్ని ఒక మూసలో బంధించేస్తున్నారు. మా పూర్తి నటనను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండానే ఒక ఇమేజ్‌ను కట్టబెడుతున్నారు. అదే హీరో సెంట్రిక్ కథల విషయానికొస్తే, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏది చూస్తామో దాన్నే నమ్ముతాం. కానీ, సినిమా నిర్మాణం వెనుక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇది ఒక్కరి చేతిలో ఉండే నిర్ణయం కాదు.



# బాలకృష్ణపై భోలా బాలయ్య గీతం విడుదల




పని చేసేవాళ్లని ప్రపంచం ఇష్టపడుతుంది. పని చేయడమన్నా, సమాజ సేవ అన్నా బాలకృష్ణకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. ఆయన అభిమానులు ఆ విషయాన్నే స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేస్తుండడం అభినందనీయం అన్నారు ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను. ఆయన ముఖ్య అతిథిగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో భోళా బాలయ్య... పాట ఆవిష్కరణ వేడుక జరిగింది. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకుని ఆయన వ్యక్తిత్వంపై రూపొందిన గీతమిది. పాట విడుదల అనంతరం బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'తెరపై మంచి చేసే హీరోని చూసి వెళ్లిపోవడం కాదు. ఆయన చేసిన ఆ మంచిని స్ఫూర్తిగా తీసుకోవాలి. బాలకృష్ణ అభిమానులు ఆ దిశగానే సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బాలకృష్ణ అంటే ఏమిటో నేను ఇప్పటికే సినిమాలతో చూపించా. ఆయన అభిమానులు ఏటా పుట్టినరోజు వేడుకని ఓ పండుగలా చేసుకుంటారు. భోళా బాలయ్య పాట చాలా బాగుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె.హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు అనంతపురం జగన్, గీత రచయిత దివాకర్ అమిలినేని, గాయకుడు కరీముల్లా, సంగీత దర్శకుడు ఈశ్వర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.



# జీ కి దక్కిన వృషకర్మ శాటిలైట్ హక్కులు ?

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# రామాయణంలో భాగం కావడం అదృష్టం: కాజల్



సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే ఉంది. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్.. రాముడి పాత్రలో, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. విలక్షణ నటుడు యశ్.. రావణుడిగా కనిపించనున్నారు. ఆయన సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఓ అవార్డు వేడుకకు హాజరైన కాజల్ ఈ సినిమా గురించి మాట్లాడారు. తన కెరీర్లోనే ఇలాంటి బిగ్ ప్రాజెక్ట్ చేయడం మొదటిసారి అని అన్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. భారీ స్థాయిలో 'రామాయణ' రానుంది. గతంతో నితేశ్ తివారీఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 5వేల సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నాం' అని అన్నారు. ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం విడుదల కానుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com